Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక ఒకఅణా.

Founder : K. NAGESWARA ROW

Vol. 31. THE ANDHRA PATRIKA MADRAS, MONDAY, 18 12-1944 No 212

బియ్యం, పిండిమిల్లు యజమానులకు
యెమెరీ వాడుకదారు లందరికి
"అలిరాక్స్" సింథెటిక్ యెమెరీ
"అలిరాక్సు" నత్తడి తిప్పాడుచుండువారిచేతను, ఇంటివద్దన వైద్యంచేతను, వైద్యశాలచేతను అమోదింపబడి కొనబడుచున్నది. ఉపయోగించేయుదారు:
THE SHEVROY BAUXITE PRODUCTS CO., Ltd., Yercaud P. O.
ఇతర వివరములకు:—
M/s. GORDON WOODROFFE & CO., (Madras) Ltd.,
Post Box No 42 : : MADRAS.

జాతీయప్రభుత్వం లేకపోవడం గొప్పలోటు

అందుకని ఊరకుండవీలులేదు

ప్రభుత్వంవారిపునర్నిర్మాణవిధానం: సర్ దళాల్‌గారివివరణ

కలకత్తా, డిసెం 16: 'యుద్ధం పరిసమాప్తమై శాంతిస్థాపన జరిగేవరకూ మన మేమీ చెయ్యకుండా వూరుకోట్టయితే, దేశానికి తటికి ఆత్మవిశ్వాసం ఏర్పడుతుంది' అని భారతప్రభుత్వపు అభివృద్ధిశాఖాసభ్యులు సర్ ఆర్దేషీర్ దళాల్‌గారు కలకత్తా పత్రికా ప్రతినులభిలో ప్రసంగిస్తూ అన్నారు.

"జాతీయప్రభుత్వంయొక్క ఆవశ్యకతను అంగీకరిస్తూ దళాల్‌గారిట్లా చెప్పారు! 'జాతీయప్రభుత్వం లేకపోవటంవల్ల గొప్పలోటు ఏర్పడింది. ప్రజలను కూడగట్టుకు రావటానికీ, దేశక్షేమంకొరకు ప్రజలచేత ఎక్కువత్యాగం చేయించటానికి జాతీయప్రభుత్వం అవసరమని అంగీకరించకతప్పదు కాని, కాలగతిని మనం అరికట్టలేము. అచిరకాలంలో యుద్ధం ముగియబోతున్నది. లక్షలకొద్దీ ప్రజలు నిరుద్యోగులు కాబోతున్నారు. అందువల్ల ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోబోతుంది. కాబట్టి, ఆ పరిస్థితిని వారిచేదుకు మనం ఏదైనా చేసితీరాలి" అన్నారు.

రక్షణ విధానం

భారత ప్రభుత్వంవారి పారిశ్రామిక వ్యాపార విధానాలను వివరిస్తూ సర్ ఆర్దేషీర్‌గారు ఈ క్రింది విషయాలను చెప్పారు: టారిఫ్‌విధానాన్ని వైశాల్యంగానూ, ప్రజానీకంలోనూ చేయటానికి ప్రభుత్వంవారు సంకల్పించారు. విధివిషయాలను పరిష్కరించేందుకై శాశ్వతంగా టారిఫ్ బోర్డు నొకదానిని స్థాపించేందుకు ప్రభుత్వంవారు నిశ్చయించారు.

ఇదునుగుంచి ఇతరదేశాలతో రాయబారాలు ఇంకా ముగియలేదు. ఐనప్పటికీ, పారిశ్రామికంగా వెనుకబడిన ఇండియా, చైనా మొదలైన దేశాలకూ, అంతర్జాతీయవిధానాలకూ వైరుధ్యం ఏర్పడకుండునీ, అందుచేత రక్షణలద్వారా ఈ దేశాలు తమ స్వంతపరిశ్రమలను అభివృద్ధిపరచుకునేటందుకు అవకాశంవుండవలెనని భారతప్రభుత్వంవారు అభిప్రాయం వెల్లడిస్తూవచ్చారు. ఈ రక్షణవిధానానికి ఇతరులెవ్వరూ అడ్డుకాబోరు.

ఏపరిశ్రమలను ప్రభుత్వం స్వంతంగా నిర్వహించవలెనో అనేవిషయమై భారతప్రభుత్వంవారి కాలక్షేపానికి రాలేదు. అటువంటి పరిశ్రమను ప్రభుత్వం స్వతంత్రంగా నిర్వహించవచ్చును. ప్రభుత్వంవారి రోకొనుగోలు సూత్రాన్ని పరిగణించారు. దేశానికి చాలా ముఖ్యమైనట్టివీనీ, ప్రైవేటు వ్యాపారస్థులకు తగినంత లాభ సాటిగా వుండనట్టివీనీ ఎరువులు మొదలైన పరిశ్రమలూ, ప్రైవేటువ్యాపారస్థులు నిర్వహించలేనట్టి మరికొన్ని ప్రధానపరిశ్రమలూ ఇలాంటివాటిని ప్రభుత్వంవారే స్వంతంగా నిర్వహించవచ్చును. ప్రజలకు సుఖాధారాలుగా వుండే పథకాలను పూర్తిగాగాని, కొంతవరకుగాని స్వతంత్రంగా చేసుకొనవచ్చును, నిర్వహించనూవచ్చును.

ప్రభుత్వపు కంట్రోలు

ఇదివరకుకంటే పరిశ్రమలమీద ప్రభుత్వాధికారం ఎక్కువగా వుండకతప్పదు. కాని, ప్రైవేటుపరిశ్రమల అభివృద్ధిని అరికట్టడం ప్రభుత్వంయొక్క ఉద్దేశం ఎంతమాత్రం కాదు. జాతీయజీవితంలో ప్రైవేటువ్యాపారానికి ప్రధానస్థానం వున్నదిగనే, అది ప్రజలయోగక్షేమాలకు తోడ్పడాలి.

దేశసంపద సక్రమంగా విభజింపబడకపోయినట్లయితే అట్టి సంపద వృద్ధిచెందిప్రయోజనంలేదు. అందుచేత పరిశ్రమలకల్లా కలిగే లాభాలు న్యాయంగా పంచిపెట్టబడేవిధమైన ప్రభుత్వంవారు తప్పక యోచిస్తారు.

విదేశాలపోటీ అన్నది సంబంధమైన ముఖ్యసమస్య భారతరాజ్యాంగపట్టాలో ఇరుకు రక్షణలు. పోటీలు బహిరంగా వున్నవి. విదేశీపెట్టుబడిదార్లు భారతదేశంలో పరిశ్రమలు స్థాపించటాన్ని మన మిష్టపడు వారించలేము ఈసమస్యను గురించి తీవ్రంగా ఆలోచిస్తున్నాము. ఏదో ఒకవిధమైన విధానాన్ని ఏర్పరచుకోగలమని నానమ్మకం.'

యుద్ధానంతర కార్యక్రమం

న్యూఢిల్లీ, డిశంబరు 16: యుద్ధానంతర కార్య విధానాన్నిగురించి సర్. ఆర్దేషీర్ దళాల్‌గారు నేటిరాత్రి రేడియోద్వారా ప్రసంగించారు. దేశంలోవుండే ప్రధాన పరిశ్రమలు, అందులో ముఖ్యంగా విద్యుచ్ఛక్తి, ఇంజనీరింగు, యంత్ర నిర్మాణం వగైరాకు సంబంధించిన పరిశ్రమలయొక్క అభివృద్ధిని, విస్తరణనూ ఆలోచించేటందుకై 29 సంఘాలు స్థాపించబడినవని సర్ దళాల్‌గారన్నారు. జాతీయప్రభుత్వం అవసరమని తాముమ్మా, జాతైప్రణాళిక నిర్మాణలందరూ భావిస్తూనే వున్నారు. కాని, జాతీయప్రభుత్వం ఏర్పడేవరకూ చేతులుముడుచుకూర్చోటానికి వీలుకాదన్నారు.

'ప్రస్తుతం అమలులోవున్న రాజ్యాంగచట్టాన్ని ఆధారంగా పెట్టుకొని, యావద్భారత దేశానికి సంబంధించిన ప్రణాళికను తయారుచేస్తున్నాము మరొకవిధంగా ప్లాను చేయడానికి సాధ్యంకాదు. భవ్యభారతరాజ్యాంగ విధాన ఏవిధంగా వుంటుందో ప్రస్తుతం చెప్పటానికి సాధ్యమూ కాదు. రాష్ట్రాలు, సంస్థానాలయొక్క భవిష్యత్తు ఏవిధంగా పరిణమించినప్పటికీ, ప్రస్తుతం ప్రభుత్వంవారు తలపెట్టిన కార్యవిధానంవల్ల వారికందరకూ ప్రయోజనం కలుగుతుందనటం నిస్సందేహం. రాష్ట్ర స్వపరిపాలనకు భంగం కలిగించే ఉద్దేశం ఎవ్వరికీ లేదు. కాని, ఆర్థికాభివృద్ధి జరగవలెనంటే వేర్వేరు రాష్ట్రాలు సంస్థానాలూ ఏకీభవించి సమగ్రమైన ఒక విధానాన్ని అవలంబించటం అవసరమని ఇతరదేశాల అనభవం మనకు బోధపరుస్తున్నది' అని సర్. దళాల్‌గారు ప్రకటించారు.

"ఇప్పటికిప్పుడే ప్లానింగు ప్రారంభమైంది. ప్లానింగుకు ముఖ్యమైన లెక్కవివరాలు మనదేశంలో ఇంతవరకు లేనే లేవు. ఐనప్పటికీ కొంతవరకు కీప్లానింగు సాగితరవాత, సమగ్రమైన విధానాన్ని ప్రకటించటానికి వీలౌతుంది. ఈ విధానాన్ని విజయవంతంగా చేయవలెనన్నా అన్నిటికంటె ఈ విషయంలో ప్రజల సహకార సానుభూతులు అవసరం.

భారతదేశంలో పాడుగపోయిన దారిద్ర్యాన్ని తొలగించి, ప్రజల జీవితప్రమాణాన్ని వృద్ధిచేసే దుకు ఈ ప్రయత్నం యావత్తూ జరుగుతున్నది. ప్రజలు ఈ ప్రయత్నాలకు సర్వవిధాలా తోడ్పడగోరుతున్నాను' అంటూ దళాల్‌గారు తమ ప్రసంగం ముగించారు.

ఇండియాకు పార్లమెంటు సభ్యుల రాయబారం

అన్నిపక్షాలకు చెందినవారితో ఏర్పడును

జెకోస్లావకియాలో రష్యన్ల కొత్తవిజృంభణ

సాహిపట్టణం మిత్రక్రైవసం

మాస్కో, డిశంబరు 16: రష్యన్ బలాలు జెకోస్లావకియాలోకి ఒక కొత్త విజృంభణ ప్రారంభించారని సాహిపట్టణాన్ని స్వాధీనపరచుకున్నారని మాస్కో ప్రకటన తెలుపుతోంది.

బ్రాటిస్లావుసు 70 మైళ్లు తూర్పున ఇపోలీసాగ్‌ను జర్మనులు ఖాళీచేశారని జర్మను వార్తా సంఘ సైనిక విలేఖరి తెలుపుతున్నాడు.

బుడాపెస్టు ఉత్తరంగా ఇపాలునదీ అవల రష్యనుల రెండు రోజుల విజృంభణవల్ల బ్రాటిస్లావుమార్గానికి ముప్పు వాటిల్లింది. అది వియన్నాకు ముఖద్వారమవుతుంది. దీనివల్ల జెకోస్లావకియాలో జర్మను బలాలకు కూడా ఉపద్రవము వాటిల్లుతోంది. ఆస్ట్రియాకు ముప్పు అటుండనిచ్చి ముఖ్యంగా తూర్పు జెకోస్లావకియాలోని జర్మనులేరులను విడదీయటానికి యీ దాడివల్ల అనువైన స్థావరం దొరికింది ఈ రాష్ట్ర హంగరీలో మిస్కోల్కు ఉత్తరాన సోవియట్లు సాగిస్తున్న మరో పోటువల్లనూ యీ దాడివల్లను జర్మనుల ఉభయ పార్శ్వములకు ప్రమాదం కలుగుతోంది.

సోవియటు ఫిరంగులు బుడాపెస్టుకు అతి సమీపంలోనుంచి జర్మన్ తిరుగుదెబ్బలను వమ్ముచేస్తున్నాయి రష్యనులు బుడాపెస్టు నగరంద్వ నిర్మించుకున్న కందకాలు యిరువైపు రక్షణలను ధ్వంసంచేసి కొత్తప్రదేశం సాధించుకున్నారు.

మాస్కో ప్రకటన

మాస్కో, డిశంబరు 16: మాస్కో ప్రకటన యిలా తెలుపుతోంది: డిశంబరు 16వ తేదీన హంగరీలో మిస్కోల్కులో యీశాన్య ఉత్తర దిశలలోని ఒక రైల్వేకట్టను మన పక్షం జవానాదళములను మనసేనలు ఆక్రమించాయి. ఇక్కడ 810 జర్మన్ హంగేరియన్ సైనికులు ఖైదీలుగా చిక్కారు. ఇతర స్థలాల్లో మార్పేమీలేదు

జర్మన్‌నావల ముంపు.

బాల్టిక్‌లో మూడు జర్మన్ డిస్ట్రాయర్లు, లిబారేవుపై జరిగినదాడిలో 6 జర్మన్ నవానావలు, ముంచబడ్డవని ఒక సోవియటు నౌకాప్రకటన తెలిపింది.

(రాయిటరు)

యుద్ధసామగ్రి మాత్రమే ఉత్పత్తి

వాషింగ్టన్, డిసెంబరు 16: యుద్ధంలోకి పోకపోతే ఒప్పుకుంటే పని చెయ్యి. ఇదీ ఇప్పుడు అమెరికా అంతా కెవాజు అగత్యమైన యుద్ధావసరాలకి కాకుండా మరే ఉత్పత్తి జరగకుండా ప్రభుత్వం ఇనుపకట్టుబిగి చేసింది.

కార్మికమహాసభతీర్మానం ఫలితం

లండన్, డిసెంబరు 16: కార్మికపక్ష సమావేశంలో భారతస్వపరిపాలన విషయమై తీర్మానం జరిగింది కనక, ఇకపార్లమెంటు సభ్యులలోని సర్వపక్షాలకూ చెందిన వారి రాయబారవర్గం భారతదేశానికి పోవడానికి ఏర్పాట్లు జరగవచ్చునని తెలుస్తోంది.

భారతీయులు ఈ దేశంలో పడుతోన్న బాధలు అభిప్రాయపడ్డారు కనక, ఇటువంటి రాయబారం పంపాలన్న ఉద్దేశం పొడమింది ఈ అభిప్రాయాన్ని మొదట వెల్లడించింది భారతీయ కాంగ్రెస్‌వాదులు. ఈ విషయమై రాయిటరు ప్రతినిధి భారతీయ కాంగ్రెస్‌వాదుల సంఘాధ్యక్షుడైన పి. బి. శివ్‌ను కలుసుకుని మాట్లాడగా ఆయన ఇట్లా అన్నాడు: "జాతీయప్రాతినిధ్యంగల ఇట్టి రాయబారవర్గం భారతదేశానికి పోవడం వల్ల హాని ఏమీ ఉండదు పైగా పరిష్కారానికి మార్గం ఏర్పడేందుకు అది చాలా తోడ్పడుతుంది. జాతీయప్రాతినిధ్యం అని అనడమె గుర్తుకంటే, టోరీల అంగీకారం లేకుండా బ్రిటన్ భారతదేశానికి స్వసమాధానం కుదరడం అసంభవం. ఈ అభిప్రాయం నేనుస్వయంగా వెల్లడిస్తున్నాను. భారతీయుల భావాలను పురస్కరించుకుని గానీ, వారి అంగీకారం తోటిగానీ నేనీ అభిప్రాయం వెల్లడించడంలేదు.

"ఈరాయబారం వుద్దేశం భారతదేశం స్వపరిపాలనకు అర్హమైనదా కాదా అని నిర్ధరించడంకాదు. మిత్రరాజ్యాల యుద్ధావసరాలకూ బ్రిటన్‌కు ఆదేశంలోగల అవసరాలకూ భంగంకలగకుండా త్వరలో భారతదేశం స్వతంత్ర అయే మార్గం ఏమైనా ఉందా అని ఆలోచించడం. ఈరాయబారవర్గం వెళ్లడానికి ముందే రాజకీయపక్షాలూ, రాష్ట్రీయ శాసనసభల సభ్యులూ విడుదల చేయాలని నా అభిప్రాయం. ఈ పద్ధతిలో జరిగిన పద్ధతిపై ఒక పరిష్కారం జరగడం సాధ్యమని నా ఉద్దేశం."

కార్మికపక్ష సమావేశంవారు భారతదేశంవిషయమై జరిపిన చర్చకు లండన్ పత్రికలూ, రాష్ట్రీయ పత్రికలూ చాలా ప్రాధాన్యమిచ్చి ప్రకటించాయి. వ్యాఖ్యలు ఆశ్చర్యం వెలువడలేదు.

మాంచెస్టర్ గార్డియన్ పత్రిక మాత్రం సంపాదకీయంలో ఇట్లా వ్రాసింది, 'బాధ్యతాయుత జాతీయప్రభుత్వ' స్థాపనకు భారతీయులతో సంప్రతింపులు జరపాలన్న విషయాన్ని రాజకీయఖైదీలను విడుదలచేయాలన్న విషయాన్ని కార్మికపక్షంవారు గట్టిగా కోరడం చాలా సమంజసంగా ఉంది. కార్మికపక్షంవారు లోగడచేసిన ప్రకటనలను మించి పోరాదని వాళ్ళ రన్నాడు. నాటికీ ఎందుకు కట్టుబడి ఉండాలో సరిగ్గా తెలియలేదు ఈ విషయాన్ని సమగ్రంగా చర్చించలేదు. ఏమైనా భారతీయస్వరహారాలలో అభిమాన ఉన్నవారు కొందరుండడం సంతోషించతగింది.

చర్చిల్ ప్రధానిగా ఉండగా పరిష్కారం దుస్సాధ్యం

చర్చిల్ ప్రధానిగా ఉండగా భారతసమస్య పరిష్కారమవడం దుస్సాధ్యమని కాప్టెన్ జాన్‌డుంగాలే అన్నాడు. ఈయన కార్మికపక్షానికిచెందినవాడు. పార్లమెంటు సభ్యుడు. చర్చిల్ అవలంబించిన విధానం ఫలితం జైళ్ళు క్రిక్కిరిసి ఉండడమేనని ఆయన అన్నాడు భారతీయ వ్యవహారాల నిర్వహణవిషయం ఎన్నికల సందర్భంలో ప్రాధాన్యం వహించవలసివుందనీ, ఆవిషయాన్ని కార్మికపక్షపథ చాటి చెప్పిందనీ ఆయన అన్నాడు.

జెనరల్ స్మాట్సీ పరతులు

దేశభక్తుల ప్రత్యుత్తరం

ఏథెన్సు, డిసెంబరు 16: జనరలు స్మాట్సీ సంధి మరతులకి దేశభక్తుల బృందం వారు జవాబు పంపారు. ఈ మధ్యాహ్నం ఇక్కడి బ్రిటిషు కచ్చేరికి చేరింది.

ఆటికా ఖాళీచేస్తామని వారు ఒప్పుకున్నారట. ఏథెన్సులోను పిరూజులోనూ ఎలాస్‌వారు పోరుమాని శస్త్రాలిచ్చివేయాలని ఉత్తరువు చేస్తామన్నారట-ఐతే వారి తరఫున కొన్ని మరతులు విధించారట ఏథెన్సుకి అవకాశలగా మౌంటెన్ బ్రిగేడ్‌ను పంపివేయాలనేది ఒక మరతు.

తెలిపి లేకుండా పోరాటము, ఆగకుండా రాజకీయ చర్చలు జాబులు జవాబులు జరిగింతర్వాత ఈ సంగతులు స్పష్టముగా తేలుతున్నవి.

(1) ఆటికానుంచి తప్పుకుంటానికి ఎలాస్ అంగీకరించారు కాని ఇంకా శస్త్రత్యాగానికి స్మాట్సీ చెప్పినట్లు ఒప్పుకోవాలి.

(2) జాతీయ ఐకమత్యంతో కొత్తప్రభుత్వం ఏర్పరచాలని ఇయూమ్ వాదన. నిరాయుధం చేసేపని ఈ కొత్త ప్రభుత్వం తలపెట్టాలి.

(3) ఆర్చ్ బిషప్ డామస్కినాస్ రీజంట్‌గా ఉండటానికి ఒప్పుకున్నాడు పార్టీలకి అతీతంగా ఇందువల్ల కేంద్రీకరణం ఉంటుంది. బ్రిటిష్ ప్రభుత్వం ఇందుకు ఒప్పుకుంటుంది. ఇప్పటి ప్రభుత్వం ప్రతిక్రియకు చేయకుండా ఈ పద్ధతి వల్ల ఉపయోగముంటుంది. రీజంట్‌నియామకం పద్ధతి బాగా గుర్తులు ప్రభుత్వపు పార్టీలవారందరూ తిరస్కరిస్తున్నారు. ఒప్పుకోవచ్చుకూడా అయితే ఇయూమ్‌గారి అభిప్రాయం ఇంకా తెలియదు.

గ్రీసురాజు నిరాకరణ

లండన్, డిసెంబర్ 16: ఇప్పటి కలహాల్లో రీజంట్ నియామకంవల్ల సంధికుదురుతుందనుకుంటూ ఉండగా గ్రీస్‌రాజు జార్జి స్థితిరేకించినట్లు గూఢిగా తెలుస్తోందని సండేటైమ్స్ విలేఖరి వ్రాస్తున్నాడు.

మంత్రివర్గ సమావేశం

ఏథెన్స్, డిశంబరు 16: వైస్వస్థితి, రాజకీయస్థితి యావత్తూ విచారించటానికి కని గ్రీస్ మంత్రివర్గం నిన్నరాత్రి సమావేశమైంది.

ప్రవాసినాయకుని అభిప్రాయం

ఏథెన్సు, డిశంబరు 16: ప్రవాసిగ్రీక్ నాయకుడు జనరల్ ప్లాస్టిరాస్ ఆర్మర్ ఇక్కడికి వచ్చాడు. ప్రధాని పపాండ్రూ ప్రత్యేకించి పిలిచాడు. రాజకీయంగా సమాధానపడితే యూపాటికే అంతా సక్రమంగా ఉండేదని ఇకడన్నాడు స్వేచ్ఛాయుతమూ ప్రజారంజకమూ ఐన ప్రభుత్వం ఏర్పడుతుందనుకుంటానన్నాడు 1933-40 సం॥ ఉండిన నియంతృత్వ ఫలితమే యిప్పటి స్థితి అనీ ప్రజల స్వేచ్ఛను అన్ని ముప్పులనుంచీ రక్షించాలనీ భావిస్తూ ఇలా అన్నాడు. పపాండ్రూ ప్రభుత్వం పని యెత్నికలకి తయారుచేయటమే గాని ఇప్పటి కార్యానికి సబబులేదు.

గ్రీస్ మాసిడోనియా గ్రీస్‌కే చెందాలనీ ఆ ప్రాంతానికి స్వపరిపాలన కావాలనే వారు గ్రీకులుగా లెక్కకు రారనీ అన్నాడు.

పగలనకా రాత్రనకా పోరు

స్మాట్సీ ప్రకటన

ఏథెన్స్, డిశంబరు 16. పిరూస్‌నుంచి ఎలాస్‌వారిని కొంతవరకు తొలగించగలిగాము. ముఖ్యమైన రేవుకు తూర్పు పట్టు ప్రబంధాన్ని ముగాను తిరిమాము అని జనరల్ స్మాట్సీ ప్రకటిస్తున్నాడు నలుగురు చచ్చారు. 12 గురు గాయపడ్డారు. ఏథెన్స్ ముఖ్యవీధుల్లో గర్జపడ్డంతున ఇలా జరిగింది.

ఖైదీలు

బ్రిటిషువారూ గ్రీక్ ప్రభుత్వ పక్షాలూ సుమారు 2800 మందిని మొదటి నుంచీ ఇంతవరకు వైదు చేశారు. కొందరు ఎలాస్‌వారు కాకపోవచ్చును. విడుదల చేయవచ్చు నేమోనని వీళ్లపరిగతి వాకబు చేస్తున్నారు. గ్రీక్ పోలీస్ ఎందరిని బందీలుచేసింది తెలియదు. ఎలాస్‌వారు

(2-వ పేజీ మూడుదు)

ఆంధ్రజిల్లాలకు లా కాలేజీ

వచ్చే జూలైలో రాజమండ్రిలో తెరువబడును

ఏలూరు, డిసెంబరు 16: ఆంధ్రకళ్య విద్యాలయమునకు రఫున, రాబోవు జూలై మాసమునందు రాజమండ్రిలో లా కాలేజీ నొకదానిని స్థాపించుటకు విశ్వవిద్యాలయపు సిండికేటువారు ఈనెల 2 వ తేదీన గుంటూరులో జరిగిన సమావేశమందు నిర్ణయించినసంగతి సిండికేటుసభ్యులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఎం. ఎల్. ఏ. గారు నిన్నసాయంకాలమిచట ఏలూరుకాలేజీ ధనసౌకర్యసందర్భమున జరిగిన బహిరంగ సభలో ప్రసంగించుచూ తెల్పిరి.

ప్రత్తగా స్థాపిపబడే లా కాలేజీ తాత్కాలికంగా రాజమండ్రిలో నెలకొలుపబడునని, అనంతపురంజిల్లా ఆంధ్ర విశ్వవిద్యాలయమందు శాశ్వతంగా కాలేజీ అనంతపురం మార్చబడుటకు నిశ్చయింపబడినదని శ్రీ రెడ్డిగారు తెలియజేసిరి.

కాలేజీయందు, యిదివరలో శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యరు కమిటీవారి రికమెండేషన్ ననుసరించి 2 విభాగములైన కోర్సులు అనగా, ఇంటర్మీడియటు పరీక్ష ప్యాసైన వెంటనే, చేరి 3 సంవత్సరములు చదువవలసిన కోర్సునకటి, బి. ఏ. ప్యాసయిన పిమ్మట 2 సం॥ములు చదువవలసిన కోర్సు ఒకటి, ఏర్పరచబడునని గూడ శ్రీ రెడ్డిగారు చెప్పిరి. (స్వ. వి)

జిన్నాజి వాబు

సప్రూకు అందకమునుపే ప్రచురణ

అలహాబాద్, డిసెంబరు 16: రాజీ సంఘాధ్యక్షుడు సర్ తేజ బహదూరు సప్రూగారు ఇట్లు ప్రకటించుచున్నారు.

నేను జిన్నాగారికి వ్రాసిన ఉత్తరం, ఆయన నాకు వ్రాసిన జవాబు పత్రికల్లో అచ్చు పడినవని నిన్న కొందరు విలేఖరులు వచ్చి నాతో చెప్పారు. సారాంశం తెలిపారు. ఈ ఉదయం ఇక్కడి పత్రికల్లో ప్రచురించారు. ఈ మధ్యాహ్నం ఇవుడే జిన్నాగారి ఉత్తరం నాకు అందింది. ఆయన ఉత్తరం చేరేదని మాత్రం లేపు ప్రార్థన ఆయనకి వ్రాస్తాను.

ముస్లింలీగు ఉద్దేశాలకు సంబంధించినంతవరకు ముస్లింలీగు ప్రచురించిన తీర్మానాలు జిన్నాగారి ఉపన్యాసాలు, వెల్లడైనగా ధీ జిన్నా ఉత్తరాలు మొదలైనవి కమిటీ ఆలోచిస్తుంది. పలుప్రాంతాలనుంచి పలువురు మాచవలం తెలుపుతూ మెమోరాండములు పంపుతున్నారు.

సభ్యులు చాలు గైదు గురునుంచి తప్ప అందరనుంచీ ఉత్తరాలు వచ్చినవి. ఈ నెలఖరున సభ ఎక్కడజరిగేదీ, మంగళవారం సాయంత్రానికి ఖాయంగా తెలుపుతాను

ఈ కమిటీ పద్ధతిని హర్షిస్తూ ఇంగ్లాండు నుంచి పలువురు రాశారు

ఇంకా ఎవరైనా చేర్చుకోవాలంటే కమిటీవారే చేర్చెదరు.

సంఘకార్యక్రమమునకు అంతరాయము కలుగదు

అలహాబాదు, డిశంబరు 16: సప్రూ రాజీ కమిటీకి ముస్లిమ్‌లీగు అధ్యక్షుడగు జిన్నాహమాయము నిరాకరించుటవల్ల సదరు కమిటీ కార్యక్రమమున కెట్టి అంతరాయము కలుగదని యునైటెడ్ ప్రెస్‌వారికి తెలియుచున్నది. లీగువారి తీర్మానములవల్లను, జిన్నాగారి ఉపన్యాసములవల్లను సాంఘిక సమస్య విషయమై లీగు వైఖరి యెట్టిదో తెలిసికొనుటకు కొరవలసినంత విషయజాలము కమిటీవారికి కలదు. ఐనప్పటికి రాజీ కమిటీవారి నిష్పాక్షికతతో చర్చించి, స్థితిగతులు స్పష్టముచేయ జిన్నాగారు నిరాకరించినందులకు చింతించుచున్నారు.

జిన్నాగారి లేఖ అందగానే సర్ తేజ బహద్దూర్ సప్రూగారు ఒక ప్రకటన గావించవచ్చును.

రాజీకమిటీ ప్రథమ సమావేశము ఢిల్లీలో డిసెంబరు 29 తే జరుగునని ఇప్పుడు నిశ్చయముగా చెప్పకచ్చును. ఈ సందర్భమున సర్ సప్రూగారు త్వరలో ప్రకటన గావించెదరు. యు. ప్రె

విజయలక్ష్మి పండిట్

న్యూయార్కులో సన్మానము

న్యూయార్కు, డిసంబరు 14: విజయలక్ష్మి పండిట్‌పతిని సత్కరించుటకు ఇండియాలీగు అధ్యక్షుడు పెంట్ బక్‌గారు సమావేశపరిచిన సభకు దాదాపు 125 మంది వచ్చిరి. వీరిలో లిబరల్ పార్టీకి చెందిన ప్రముఖులను, భారతదేశ మిత్రులను చాలమంది కలరు.

పండిట్ సతి సభలో ఉపన్యసించుచు భారతదేశ స్థితిగతుల విషయమై యాస్టాగోష్ఠిగా మాట్లాడెను. భారత దేశ స్థితిగతులు ఐరోపాయందలి ఆక్రమిత దేశముల స్థితిగతులతో తుల్యముగా నున్నవని ఆమె చెప్పెను. బెంగాల్ క్షామమును గూర్చి ఆమె దీర్ఘముగా వివరించి చెప్పెను.

పెసిఫిక్ రిలేషన్స్ సంఘాధ్యక్షుడు ఎడ్వర్డ్ సి. కాస్టరు, డార్టమౌత్ కాలేజీ యాటాంగ్, లూయీ ఫిషర్ గ్రంథకర్త యరు విన్సెంటుషీన్ మున్నగు ప్రముఖుల సభనలంకరించి యుండిరి.



పోలాండు సమస్యపై విభేదాలు

చర్చిల్, స్టాలిను, రూజువెల్టు సమావేశానికి ప్రతిబంధకం

న్యూయార్కు, డిసెంబర్ 15: రూజ్‌వెల్ట్, చర్చిల్, స్టాలిన్ల సమావేశం, మహా లాండరగా జరిగితే, ఫిబ్రవరిలో జరగవచ్చునని వాషింగ్టన్‌నుంచి వచ్చిన అసోసియేటెడ్‌ప్రెస్‌వారి వార్తను బట్టి తెలుస్తోంది. క్రిస్టమస్ సందర్భంలో మామూలుగా ఇచ్చే ఉపన్యాసాన్ని ఇవ్వడానికి రూజ్‌వెల్ట్ ఏర్పాటు చేసుకున్నారనీ, జనవరి మొదటివారంలో, ఆయనకి, సాంవత్సరిక బడ్జెట్‌పై కాంగ్రెసుకు సందేశాలివ్వవలసిన పనిఉందనీ కూడా ఆవార్తవల్ల తెలుస్తోంది. ప్రారంభోపన్యాసం ఇచ్చేందుకుగాను జనవరి 21న ఆయన ఇక్కడ ఉండవలసి వుంది.

లండన్, డిసెంబరు 16: విదేశాంగ విధానం విషయమై ఈ మధ్య పార్లమెంటులో జరిగిన చర్చలు బ్రిటిషు రాజకీయ వర్గాలలో చాలా నిరుత్సాహం కలిగించాయి. ఐతే మూడుదేశాల నాయకుల సమావేశం త్వరలోనే జరగవచ్చునని, మిత్రరాష్ట్రాలలో రష్యా, బ్రిటనులు అవలంబిస్తున్న విధానం యెడల అమెరికా తన అభిప్రాయాన్ని వెల్లడించవచ్చునని వాషింగ్టన్‌నుంచి వచ్చిన వార్తలు ఆనిరుత్సాహాన్ని కొంతకు కొంత ఉపశమింపజేశాయి.

నిన్న కామన్స్‌లో పోలెండు రష్యా సంప్రతిపుల విషయమై చర్చిల్ వివరించిన విషాదగాథ, విన్నవారిలో చాలా ఆందోళన రేపింది. ఈ సమస్యల్లో మిత్రరాజ్యాలలోనే పొరుపులు పొసగుతాయా అన్న భయం కలిగించింది. త్వరలోనే ముగ్గురు పెద్దల సమావేశం జరగాలనీ, ముగ్గురు రెండు దేశాల నాయకులూ ఇందుకు ముందుకు రావాలనీ, ఇది అత్యంత అవసరమనీ చర్చిల్ స్పష్టంగా ప్రకటించడంవల్ల ఈ భావాలకు మరింత బలం కలిగింది. చర్చిల్ ఇంతగా చెప్పడంవల్ల ముగ్గురు పెద్దల సమావేశానికి పోలెండ్- రష్యా ప్రతిష్టంభనే కారణమా అని కూడా అనిపించింది.

వాషింగ్టను నుంచి వచ్చిన వార్తలు మంచి ఉత్సాహమే కలిగించి నప్పటికీ, గ్రీసు, పోలెండ్ వ్యవహారాలపై జరిగిన చర్చలూ, గ్రీసు విషయంలో కార్మికపక్షంసమావేశంలో సభ్యులిచ్చిన తగూలూ వెస్టమినిస్టరును ఇంకా దిగాలు స్థితిలోనే ఉంచాయి. ఏమైనా, యుద్ధములో గెలవాలనే బ్రిటిషు ప్రజల పట్టుదలే లోగడ ఎదుర్కొన్న తీవ్ర సమస్యలను తట్టుకోవడానికి తోడైందన్న భావం బాగా వ్యాపించింది.

పోలెండు విషయమై నిన్న కామన్స్‌లో చర్చిల్ చేసిన ప్రకటనను మాస్కో రేడియో ఈ ఉదయం సాకల్యంగా విమర్శించింది. రష్యన్లమీద మాత్రం ఇంతవరకూ ఏమీ తెలుపడలేదు.

పోలెండు సమస్య విషయమై అమెరికన్ ప్రభుత్వాభిప్రాయం వెల్లడి అవాలనీ, యూరపులో తలనూపే సమస్యలను పరిష్కరించడానికి తగు ఏర్పాట్లు చేయాలనీ అమెరికన్ పత్రికలు వ్రాశాయి. అమెరికన్ల అభిప్రాయాన్ని వెల్లడిస్తూ త్వరలోనే ఒక అధికార ప్రకటన చేయవలసి వస్తుందని స్టెట్టినియస్ అన్నాడు.

పగలనకా రాత్రనకా పోరు

స్మాట్సీ ప్రకటన

ఏథెన్స్, డిశంబరు 16. పిరూస్‌నుంచి ఎలాస్‌వారిని కొంతవరకు తొలగించగలిగాము. ముఖ్యమైన రేవుకు తూర్పు పట్టు ప్రబంధాన్ని ముగాను తిరిమాము అని జనరల్ స్మాట్సీ ప్రకటిస్తున్నాడు నలుగురు చచ్చారు. 12 గురు గాయపడ్డారు. ఏథెన్స్ ముఖ్యవీధుల్లో గర్జపడ్డంతున ఇలా జరిగింది.

ఖైదీలు

బ్రిటిషువారూ గ్రీక్ ప్రభుత్వ పక్షాలూ సుమారు 2800 మందిని మొదటి నుంచీ ఇంతవరకు వైదు చేశారు. కొందరు ఎలాస్‌వారు కాకపోవచ్చును. విడుదల చేయవచ్చు నేమోనని వీళ్లపరిగతి వాకబు చేస్తున్నారు. గ్రీక్ పోలీస్ ఎందరిని బందీలుచేసింది తెలియదు. ఎలాస్‌వారు

(2-వ పేజీ మూడుదు)

హోమ్యో పతిక్
మందులు
భారత్ హోమ్యో ఫార్మశీ
పోస్టు బాక్సు - 88. లక్నో.

ఆంధ్రజిల్లాలకు ఏజంట్లు:
Dr. E. Ramagopala Rao,
సిటీ హోమియోస్టోర్సు,
గుడివాడ (కృష్ణాజిల్లా)

తాల్వార్ 'T' కస్తూరి
నైజాం గవర్నమెంటువారిచే పరీక్షింపబడి సర్టిఫై చేయబడినది. దానిమీద 'T' మార్కు చూడుడు. ఇతరములు వాడకుడు.
K. L. TALWAR & BROS., Ludhiana.

ప్రకటన

నా తాలూకు నె 3201 రు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా బాండు రు 150 లు విలువగలది 5-12-44 తేదీని నేను ప్రకాశరావుపాలెమునుండి తాడేపల్లిగూడెంకు ప్రయాణము చేయుటలో ప్రమాదవశమున యెక్కడో పడిపోయినది. దొరకినవారు నాకు తెలియపరచినవెంటనే రు 20/- లు బహుమతియిచ్చి తీసుకొందును.

వంకిన చలపతిరావు,
కాగుపాడు, తాడేపల్లిగూడెం తాలూకా.

కావలెను

ఇందుమూలముగా తెలియపరచునదేమనగా, నెం. 809 తెనాలి కో-ఆపరేటివ్ స్టోర్సులో పనిచేయుటకుగాను ఒక మేనేజరు కావలెను. సహకార శిక్షణాలయములందు ట్రైనింగుపొంది వ్యాపారమునందు అనుభవముగలవారు మాత్రమే దరఖాస్తులు, లోగడ అనుభవములు, యోగ్యతలు వుదహరించుచూ 22-12-44 తేదీలోపుగ పంపవలెను. ఆస్తిహామీ కనీసము రు 5,000 వరకైననూ, యిచ్చువారుగ నుండవలెను. జీతము రు 1000 లు హామీగా నుండవలెను. జీతం నెల 1-కి రు 50. మొదలు రు 70-0-0 వరకు యివ్వబడును.

తెనాలి 15-12-44 — నన్నపనేని వెంకటరావు, అధ్యక్షులు. తెనాలి కో-ఆపరేటివ్ స్టోర్సు

గ్రాండ్ ఎస్. ఎం. రైల్వే.

ఎండుమిరపకాయల సప్లయి

ఎం అండ్ ఎస్ ఎం. రైల్వే గ్రేయిన్ షాపులకు 1944 డిశంబరు మొదలు 1945 ఫిబ్రవరివరకు మూడు మాసములు ఎండుమిరపకాయలు సప్లయిచేయుటకు సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2. మొత్తము కావలసిన ప్రమాణము సుమారు 6,000 ఇంపీరియల్ మణులు. పైన తెలిపిన మూడు నెలలకు నెల 1-కి 2,000 మణులువంతున సమానముగా డెలివరీ చేయవలెను.

3. సప్లయి గుంటూరు సివిల్ జిల్లానుండి మాత్రమే చేయవలెను. మిరపకాయలు నాణ్యమైనవిగాను, బాగా యెండినవిగాను, శుభ్రమైనవిగాను, క్రొత్తపంటవిగాను అయి యుండవలెను.

4. రాయపురం, బెజవాడ, బళ్లారియందు గల రైల్వేస్టాషుడిపోలకు, ఎఫ్. ఓ. ఆర్. గా సప్లయి చేయబడు మిరపకాయల ఖరీదు, అమ్మకము పన్ను, గోనెలఖరీదు చేర్చి ఒక్కొక్క యింపీరియల్ మణుగుకు పైమూడు నెలలలోను ఒకేవిధముగా నుండవలెను.

5. సప్లయిచేయబడు మిరపకాయలరకము నచ్చు 1 పౌండుకు తక్కువకాకుండ, టెండరు ముగింపు తేదీకిలోపుగా దిసువ సంతకముచేసిన వారికి అందులాగున పంపవలెను. టెండర్లు 1944 డిశంబరు 27-వ తేదీ ముగింపబడును.

6. ధరావతు క్రింద రు 250/ లు మద్రాసు బాంకు బోనులో ఎం అండ్ ఎస్. ఎం. రైల్వే సెక్రటరీ అండ్ క్యాషియర్‌వద్ద జమచేసి సదరు రసీదును ప్రతి టెండరుతో జతపరిచి పంపవలెను.

7. టెండర్లు 1944 డిశంబరు 28-వ తేదీ తెరవబడును. గెలుపొందిన టెండరువారు, కంట్రాక్టును సక్రమముగా నిర్వహించుటకు గాను రు 1,000/-లు (వెయ్యిరూపాయలు) సెక్యూరిటీడిపాజిటు చెల్లించవలెను. దీనికి వడ్డీలేదు. తక్కువ టెండరుగాని మరి లేదా యితర టెండరునుగాని అంగీకరింపవలసిన బాధ్యత దిసువ సంతకముచేసినవారికి లేదు. మరియు, అవసరమైనచో కంట్రాక్టులో కొంతభాగముమాత్రమే యిచ్చుటకు హక్కు కలిగియున్నారు.

Park Town, Madras 14-12-44 } Food Controller, M. & S. M. Railway.

గనోక్వెల్
అన్ని సెగలను అద్భుతముగా తగ్గించును. అన్ని మందుల షాపులలో దొరకు.
ఈశ్వర ఫార్మసీ, మద్రాసు.

అమెరికనులపై అగ్నివర్షం

పశ్చిమరంగంలో పాంజెరోదళ ప్రతిఘటన

లండన్, డిసెంబరు 16: డిల్లింజెన్ వద్దవున్న ప్రధానజర్మన్ రక్షణశ్రేణిని అమెరికన్ సేనలు భేదించినవి. సార్ గ్యూమైన్స్‌కు ఈశాన్యంగా ఐదుమైళ్లలో వున్న రైన్‌హైమ్, సీడెర్-గెయిల్ బాచ్ పట్టణాలను మిత్రసేనలు ఆక్రమించినవి.

డిల్లింజెన్ కట్టణంలోని 13 భవనాలు, 14 ఫిరంగి స్థానాలు మిత్రవశమైనవి. ప్రతి అడుగు మేరను జర్మనులు భయంకరంగా ప్రతిఘటించారు. రక్షణస్థానాలనుచి జర్మనులను తరిమివేయడంలో అమెరికన్ టాంకులు, టాంకువిధ్వంసక యంత్రాలు బాగా సహాయపడినవని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు.

పలాటినేట్ సరిహద్దునుంచి-ఒక్క జనరల్ పాచ్ రంగంలో తప్ప- జర్మన్ ప్రధాన సైన్యం పలాయనం సాగిస్తున్నదని సీజ్‌ఫ్రీడ్ శ్రేణివద్దవున్న రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. జర్మన్ సైనికులేగాక ఆప్రాంతంలోని జర్మన్ ప్రజలు కూడా సీజ్‌ఫ్రీడ్ శ్రేణివద్దకు తరలిస్తున్నట్లు తెలుస్తున్నది.

డ్యూరెన్ పట్టణంపైకి పురోగమిస్తున్న జనరల్ హాడ్జికీ సేనలపై జర్మన్‌లు దడజనుపైగా ఎదురుదాడులు జరిపారు. గాని, అన్నీ విఫలమైనవని ఆ మిత్రసేనతో వున్న రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. ప్రస్తుతసైన్యం జర్మనీ సరిహద్దులో మరొక బ్రిడ్జి హెడ్‌ను ఏర్పాటు చేసుకున్నది ఇప్పటివరకు జర్మనీ సరిహద్దులో 16 మైళ్ల రంగంలో నాల్గు స్థావరాలు లభ్యమైన వన్నమాట.

జర్మనులు సీజ్‌ఫ్రీడ్ శ్రేణివద్ద మిత్రసేనల ముట్టడిని ఎదుర్కోడానికి సర్వబల సంపదనూ సమాయత్తపరుస్తున్నారు. ప్రత్యేకంగా జర్మన్ భూభాగంలోనే జనరల్ పాటన్ సేనలు 40 మైళ్లకుమించిన రంగంలో చేరినవి. రోర్‌కు పశ్చిమంగా మిగిలివున్న ఒక్క జర్మన్ పట్టణం జెర్జెనూర్ మిత్రసేనల వశమైంది.

తీవ్ర ప్రతిఘటన

జనరల్ పాటన్ సేనల విజృంభణను అరికట్టడానికి జర్మన్ హైకమాండ్ కట్టుదలతో పనిచేస్తున్నదని పారిస్‌నుంచి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. సప్తమ సైన్యాన్ని ప్రతిఘటించడానికి జర్మనులు మరొక ప్రాంతంనుంచి పాంజర్ దళాన్ని తెచ్చారు. సీజ్‌ఫ్రీడ్, మాజినో శ్రేణులలోని జర్మన్ ఫిరంగులు అమెరికన్ సేనలపై అగ్నివర్షం కురిపిస్తున్నవి. లిక్సంబర్గ్ ప్రాంతంలో బలీయమైన జర్మన్ రక్షణలో వున్నట్లు తెలుస్తున్నది. క్రొత్తగా వచ్చిన పాంజర్ దళాలు కూడా భయంకరంగానే ప్రతిఘటిస్తున్నవి. లాటిన్ బర్గుకు పశ్చిమంగా ఘోరమైన యుద్ధం జరుగుతున్నది. సార్‌లాతెర్న్ వద్ద తృతీయసైన్యం తీవ్రప్రతిఘటనతో ఎదుర్కొంటున్నది. కొరల్, నూటకు 10 మైళ్లలో వున్న పాలాటినేట్‌లోకి ప్రస్తుత సైన్యం చొచ్చుకు పోయినది. జనరల్ పాచ్ సేనలు మరొక 80 మైళ్లు పురోగమిస్తే జర్మనుల ప్రధాన రాకపోక సౌకర్యాలపైనా, ఆగ్నేయస్థానాలపైనా దెబ్బతీసినట్లవుతుంది. రోర్‌నదికి పశ్చిమంగా లిండెర్న్, మిఫారెట్ ప్రాంతంలో (లిన్నిచ్‌కు వాయవ్యంగా 8 మైళ్లలో) జర్మనులు 16 తేదీ ఉదయం ఎదురుదాడి జరిపారు.

పశ్చిమరంగ యుద్ధం

పశ్చిమరంగంలో యుద్ధం అనుకున్న దానికంటే త్వరలోనే జ్రజ్వలించవచ్చునని రాయిటరు మిలిటరీ విలేఖరి వ్రాస్తున్నాడు. జర్మన్ కవచదళాల కదలికకు ఇది అనువైన సమయం. స్థగడచిన రెండురోజులలో కోల్మార్ రంగంలో ఈ చిహ్నాలు కనిపించినవి.

జర్మన్ కాల్పుల ఉధృతం

జనరల్ పాటన్ సేనలపైజర్మన్ ఫిరంగి కాల్పుల ఉధృతం హఠాత్తుగా యెక్కువైది తృతీయరంగంలో మొత్తం మిత్రపురోగమనవేగం తగ్గిపోయిందనే చెప్పాలి. జర్మనులు తరుచు యెదురుదాడులు జరుపుకున్నారు.

మరో ఫిలిప్పీన్సుద్వీపపై దండయాత్ర

సాంజోస్ పట్టణం స్వాధీనమైంది

నౌకాయుద్ధం సాగుతోంది

ఫిలిప్పీన్స్, డిసెంబరు 16: జనరలు మెకార్థరు ప్రధానకార్యాలయ ప్రకటనయిలా తెలుపుతోంది.

మిండానోలో దిగిన అమెరికాబలాలు తమ కొత్తస్థావరంనుంచి అయిదుమైళ్లలోని కిజెల్లి సాంజోస్ పట్టణాన్ని ఆక్రమించాయి. దాదాపు 7 నుంచి 9 మైళ్ల వరకు పురోగమనం సాగింది. మిండానోద్వీపమీద ఒక విమానస్థావరం నిర్మించటానికి పనియిప్పటికీ ప్రారంభమైందనీ, అమెరికనులతోపాటు దిగిన ఆస్ట్రేలియన్ వైమానికదళం యీ కార్యమున తోడ్పడుతోందనీ రాయిటరు ప్రత్యేక విలేఖరి చెపిపాడు.

నౌకా యుద్ధం

లండన్, డిసెంబరు 16: ఫిలిప్పీన్సులోని మిండానో పశ్చిమాన సూలూ సముద్రంలో భీకర నౌకావిమానయుద్ధాలు జరుగుతోందని జపాను వార్తాసంఘం యీదినం నెల్లడించెను. మిండానో జలసంధిగుండా మన నావలముతా గురువారంనాడు మిండానోద్వీపానికి అభిముఖంగా వెళ్ళుచుండిన సమయమున జపానువిమానాలు దెబ్బతీశాయి మిత్రనావల కాన్వాయి యిప్పటికి రాకడవల్ల ఫిలిప్పీన్సుప్రాంతాన ప్రచండ యుద్ధచర్యలు జరుగవచ్చునని అనుకొనబడుచున్నదని యీ వార్తాసంఘం చెప్పింది. మిత్రసేనల యీచర్య ఉద్దేశ్యమేమో చూడవలసి ఉంది కాని లేటేలోగల యుద్ధచర్యల మాంద్యమును తొలగించుటకు పశ్చిమాన యుద్ధరంగాన్ని విస్తరింపజేయ యత్నిస్తున్నట్లు విదితం. ఫిలిప్పీన్సులో యుద్ధగతి ఏకీతిగా నుందునో కొలదిరోజులలో తేలిపోవునని యీ వార్తా సంఘం ప్రకటించింది

మణిలాపై దాడి

ఫిలిప్పీన్స ముఖ్యపట్టణమగు మణిలాపై విమానదాడి జరిందని జపానువార్తాసంఘం దెలుపుతోంది. (రాయిటరు.)

రష్యాకు అమెరికా సప్లయిలు

వాషింగ్టన్, డిసెంబరు 16: వర్తియామార్గంగా రష్యాకు 4880 టన్నులు అనే సుమారు 130 లక్షలఫుట్లు బరువు తూగే యుద్ధ పరికరాదులు అమెరికా ప్రభుత్వం అందజేసింది. ఇదులో సుమారు 1000 తుపాకులు బ్రిటిష్‌వారు రవాణాచేశారు

భామో మిత్రకైవసం

అనేక శత్రుసైనికులు హతులు

క్యాండి, డిసెంబరు 16: నేటి ఆగ్నేయ ఆసియా యుద్ధకార్యాలయ ప్రకటన యిలా తెలుపుతోంది.

83 వ బైనాడివిజను నిన్నమధ్యాహ్నం భామోను ఆక్రమించుకొన్నది. అనేక శత్రుసైనికులు చంపబడ్డారు. చాలా యుద్ధసామగ్రి చిక్కింది.

భామో ఆక్రమణవల్ల ఉత్తరబర్మాలో కడటి పెద్దశత్రుస్థావరం తుడిచివేయబడింది ఉత్తరబర్మాలో అది ప్రధానరహదారులకూడలిస్థలంగానుండినది. అది రైలుమార్గాన లేకపోయినప్పటికి విశాలతి ఒడ్డుననుండి. ఈ విజయంవల్ల కాతాచ్చిమంగా 76 మైళ్ల విరాళతి ప్రదేశం మిత్రవశమైంది. పాటబర్మారోడుకు వేళ్లిరుసు గల నాంఖామ్ - మాంగ్ యూరాస్తావద్ద ఒక పెద్ద ఆటంకం తీంది. భామోకు యీరోడుజక్షనుకు సుమారు వంద మైళ్లమారం కలదు. (ఆ. ప్రె)

జపాను ఆక్రమణతో యుద్ధం అంతం కాదు

డా॥ కూ. అభిప్రాయం

బెల్గ్రేడ్, డిసెంబరు 16: జపాను నౌకాదళమంతా మూంధివేసి వారి విమానాలన్నీ నాశనంచేసి తుదకు జపానునే ఆక్రమించుకొన్నప్పటికి జపానుతో యుద్ధం అంతం కాజాలదనీ, జపానుసేనలు మంచూరియా ఉత్తర చైనాలను స్థావరాలుగా చేసుకొని పోరాడుననీ నిపుణుల అభిప్రాయంగా చైనా రాయబారి డా॥ వెల్లింగ్టన్ కూ గారు యిక్కడ చెప్పారు. కాని చైనా తన కర్తవ్యం నెరవేర్చగలదనియు, మిత్రదేశాల సహాయం ఎక్కువగా లభిస్తే జపానును అలస్యంలేకుండా త్వరలో ఓడించవచ్చునని యు వారన్నారు.

టుపాంటాంగ్ పునరాక్రమణ

లండన్, డిసెంబరు 16: చుకింగ్ ప్రకటన యిలా దెలుపుతోంది.

క్వాంగ్సీరంగంలో హోబీవైపు దాడిసాగిస్తున్న చైనాసేనలు డిశం 14 తే రాత్రి హోబీ వాయవ్యాన 5 మైళ్లలోగల టాపాంటాంగ్ పట్టణాన్ని ఆక్రమించుకున్నయి. హోబీకి పశ్చిమాన 12 మైళ్లలోకి చైనాబలాలు చేరియున్నయి. పాసోపింగ్యాన్నుంచి జపానువారు వెడలగొట్టబడ్డారు. ఈ పట్టణం హోబీకి 20 మైళ్ళు ఆగ్నేయంగా ఉంది. రాయిటర్

పాస్, డిసెంబరు 16: జనరల్ డిగాల్ పారిస్ చేరుకున్నారు.

గ్రామసేవకుల తర్ఫీదు

పాఠ్యక్రమము నిర్ణయించు ఉపసంఘ స్థాపన

నాగపూరు, డిశంబరు 16: లక్ష మంది గ్రామసేవకులను తర్ఫీదు చేయు స్కీము సందర్భమున పాఠ్యక్రమమును నిర్ణయించు ఉపసంఘ మొకటి స్థాపింపబడినది. దీనిలో శ్రీ ఎస్. కే. జాజూ, శ్రీ ఆర్. ఎస్. ధోత్రీ, శ్రీ ధీరేంద్ర ముజుందార్, శ్రీ కృష్ణదాసు గాంధీ, శ్రీ కేశవరావు దేవధార్, శ్రీ జవేర్‌భాయ్ పటేలు, శ్రీ పర్నేకర్, శ్రీ అర్యనాయకంగారలు సభ్యులు. వీరిలో కొందరు సేవాగ్రామవాసులే. ఖాదీ విద్యాలయ పాఠ్యక్రమమును నిర్ణయించు వారైయున్నారు. ఈ ఖాదీవిద్యాలయము నూలువడుకుటకు, నేతనేయుటకు సంబంధించిన సర్వవిషయములను బోధించు సంస్థలలో మిన్నయైయున్నది.

ఇప్పుడు నిర్ణయింపబడిన ఉపసంఘువారును, ఉపసంఘములో కలుపుకొనబడు యితరసభ్యులును కలిసి యితరగ్రామపరిక్రమలకు, గ్రామసేవకులకు బోధించు యితరవిషయములకు పాఠ్యక్రమమును నిర్ణయింతురు.

కొద్దిమంది అభ్యర్థులతో ప్రారంభం

ఒక ఉపసంఘసభ్యుడు ఈక్రిందివిధముగా చెప్పెను: సరియైన అభ్యర్థులు దొరకుటకు లభ్యము కాకపోవుటచే అభ్యర్థులను యెంచుకొనుపని మెల్లగా జరుగును గ్రామములయందలి నూతన పరిస్థితులకు అనుగుణముగా ప్రవర్తింపగలవారిని, సేవయే జీవితపరమార్థముగా యెంచువారిని మాత్రమే ప్రస్తుతము గ్రామసేవకులుగా అంగీకరించెదము. కనుక కొద్దిమంది అభ్యర్థులతో మాత్రమే స్కీము ప్రారంభింపబడును. సరియైన అభ్యర్థులు రా మొదలిడిన తరవాత వారికి శిక్షణము గరపు సంస్థ పెద్దది చేయబడును.

ప్రజలతో ప్రత్యేక సమావేశము

ఇంతమహత్తరమైన స్కీముకు ద్రవ్యము యేర్పాటు చేయుట ప్రస్తుతము ఒక గొప్ప సమస్యగా నుండును. వెంటనే పెచ్చించుటకు చరఖాసంఘములో నున్న ద్రవ్యము కొంత లభ్యమగును. కాని స్కీము పరిణతి నొంది, ఇంకా ద్రవ్యము అవసరమైన యెడల పదుద్యములకు సర్వదా సహాయము చేయుచుండిన ప్రజలు యిచ్చుకూడ ఉదారముగా ద్రవ్యసహాయము చేయదని ఆశించుచున్నాము.

శిక్షణమునకుగాను అభ్యర్థులనుండి చాల దరఖాస్తులు యిదివరకే వచ్చినవి. కాని శిక్షణమునకు ఒక సంస్థ యేర్పరుచు వరకు ఈ దరఖాస్తులు విచారింపబడవు.

శ్రీ కనూగాంధి గారు జనవరి 11 తేదీన గ్రామసేవకుల శిక్షణకేంద్రమును ప్రారంభించుచున్నారు. ఈ కేంద్రములో నిర్మాణ కార్యక్రమమునందును, ముఖ్యముగా నూలువడుకుటయందును శిక్షణ గరపబడును. ఈ కేంద్రమునందు శిక్షణము పొందువారిలో కొందరిని గ్రామసేవకులుగా నియమించు అవకాశము కలదు (ఆ. ప్రె.)

మహాత్ముని స్వాస్థ్యము

వర్ధా, డిసెంబరు 16: దినిన సంఘటనలు అతిగాసాగి ఉత్తరప్రత్యుత్తరాలు మిక్కుటమై పోయినందువలనే గాంధీగారికి విశ్రాంతి అవసరమైంది గాని అనారోగ్యం వల్లకాదు, మనస్సు నిస్పృహ చెందినదని శ్రీమన్నారాయణ అగర్వాలా గారు చెప్పారు.

వర్ధాలో నాలుగురోజులున్నందున గాంధీగారు ఎక్కువ కులాసాగా ఉన్నారు. పైవారం మళ్లీ వచ్చి ఉంటారు.

ముస్లిం సాధువులనుగురించి ఆయన రోజూ ఉర్దూ పుస్తకాలు చదువుతున్నారు.

'సర్' అనలేదని శిక్ష

బారిస్టరుపై కోర్టు ధిక్కరణనేరం

నాగ్పూరు, డిశంబరు 16: కోర్టును ధిక్కరించాడనే నేరం మోపి జిల్లా మేజస్ట్రేటు వి. పి. వర్మ అనే బారిస్టరుకు 50 రూపాయల జరిమానా, అది తప్పితే 7 రోజులు సులభ శిక్ష విధించాడు. బలఘాట్‌లో చాలా గర్గోలుగా ఉంది.

డిసెంబరు నాలుగోతారీఖున జిల్లా మేజస్ట్రేటు కోర్టులోకి వస్తూండగా వర్మగారు "గుడ్ మార్నింగ్" అని ఆమతిచారట. 'సర్' అనకపోవటం కోర్టుకు అగౌరవమని మేజస్ట్రేటు వాదించాట ఏకోర్టులోనూ సర్ అనే ఆచారం నాకు లేదని వర్మగారన్నాట. అయితే ఇదేదో సంగతి కనుక్కుంటా నని మేజస్ట్రేటనగా 'అలాగే అనుగ్రహించండి' అని వర్మ బదులుచెప్పాడట. దాని పర్యవసానమే ఈశిక్ష.

మేజస్ట్రేటు ఈచర్య చేసబడని కోర్టువారు వచ్చినపుడు అందరూ లేచినుంచోటం గౌరవార్థ మేననీ గుడ్ మార్నింగ్ అనిగాని గుడ్ మార్నింగ్ సర్ అనిగాని అనక్కర్లదనీ బలఘాట్ జిల్లాబార్ ఎసోసియేషన్‌వారు ప్రత్యేకంగా సూచనమై తీర్మానించారు.

లబ్లిన్‌కు పోలెండు ప్రధాని

చర్చిల్ ప్రకటనవల్ల కలిగిన ఫలితం

లండను, డిసెంబరు 16: పోలెండు భవిష్యత్తు విషయమై బ్రిటిష్‌వారి ఉద్దేశాలేమిటో జెల్లడైనాయికనక, పోలెండు ప్రధాని మికోలజిక్ లబ్లిన్ వెళ్లగచ్చునని యునైటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాశాడు. పోలెండు రష్యాప్రభుత్వానికి మికోలజిక్ ప్రధాని కావచ్చు. పోలెండు పూర్తిగా విముక్తమందాక తన విధులు నిర్వర్తించడానికి అతని కిది ఉపయోగపడవచ్చు.

లండనులోని పోలిష్ ప్రభుత్వంవారు పన్నిన కుతంత్రాలు బయటివారి ప్రోద్బలంవల్లనే జరిగాయని ప్రధాన మంత్రి అన్నాడట. పోలిష్ సంహార్దుల విషయం లండనులోని పోలిష్‌వారికీ, పోలెండులోని పోలిష్‌వారికీ మధ్యనేకాక, బ్రిటిష్‌వారికీ, రష్యావారికీ మధ్యకూడా తగాదా కారణంగా ఉంటూ వచ్చింది. అంతేకాక అసలు మిత్రరాజ్యాల సఖ్యతకే గీటురాయి కూడా.

ప్రధాన మంత్రిచేసిన వివరణ సంశయాలన్నిటినీ తొలగించి వేసింది. బ్రిటిష్ రష్యాల స్నేహానికి వచ్చిన ప్రమాదం ఏమీ లేదని స్పష్టపడింది. అదేకాక యూరప్ భవిష్యత్తు విషయం కూడా స్పష్టపడింది. యూరప్‌లో సోవియట్ల ప్రతిష్ఠా, బలం ఆనాటికానాడు హెచ్చుతూండడం ప్రధానీభవిష్యత్తు నాకర్షించి వుంటుంది. అందుకనే ఆతడు రష్యన్ కోరికలకు అంగీకరించాడు. పూర్వం ఏం జరిగినప్పటికీ పోలెండు పునరుద్భవం రూఢి. లండనులోని పోలెండువారూ, లబ్లిన్‌లోని వారి సోదరులూ పోలెండును బలవత్తరంగా పునర్నిర్మించడానికి పూనుకుంటారు. అదే రష్యా, బ్రిటన్ల అభిలాష కూడా.

కాంగ్రెస్ కార్యసంఘ సభ్యుల విడుదల

ఆశలేకపోలేదని జోగేంద్ర సింగ్

వర్ధా, డిసెంబరు 17: యుద్ధం జరుగుతూ ఉండగానే రాజకీయ ప్రతిష్టంభనను పరిష్కరించే నిమిత్తం కాంగ్రెసు కార్యసంఘ సభ్యులను విడుదలచేసే సావకాశంఉందా అని అడ్గగా ఆశలేకపోలేదని ప్రభుత్వ కార్యదర్శి సభ్యుడు సర్దార్ జోగేంద్ర సింగుగారు బదులు చెప్పారు. ఈయన నిన్నరాత్రి చన్నపట్నం వెళ్లారు.

జాతీయ విద్యా మహాసభ

సేవాగ్రాం, డిసెంబర్ 16: జాతీయ విద్యా మహాసభను జనవరి 11 తేదీ ఇక్కడ గాంధీగారు ఉపక్రమిస్తారు. ఈ ఆశేళ్లలోను ప్రాతిపదికలవిద్యాబోధ యెలాజరిగింది పర్యాలోచించి అన్ని దశలలోను ఉపయోగపడేట్టు జాతీయ విద్యాబోధకు సమగ్రమైన కార్యక్రద్ధతిని సభవారు నిరూపిస్తారు. సభ నాలుగురోజులపాటు జరుపుతుంది.

అధ్యక్షులుగ మరల బ్రెల్వీగారి ఎన్నిక

అఖిలభారత వార్తాపత్రికా సంపాదకులసభకు 'బొంబయి క్రానికల్' పత్రిక సంపాదకులు యస్. ఎ. బ్రెల్వీ గారు అధ్యక్షులుగా ఎన్నికలో బడినారు.

జెనరలు స్కోబీ షరతులు

1 వ పేజీ తరువాయి

ఇంతవరకు 600 మంది చచ్చారనీ 400 మంది గాయపడ్డారనీ తెలుస్తోంది. బాంబులవల్ల కలిగిన జననష్టం ఈ లెక్కలో చేరలేదు.

పోరాటం

ఏథెన్సులో రాత్రిల్లాను, ఈరోజునను వీధులలో పోరాటం జరుగుతూనే ఉంది. మరఫిరంగులు టపటపమంటూ ఉన్నవి గుళ్లు పడుతున్నవి. మంటలు మెరుస్తున్నవి. బాంబులు పేలుతున్నవి. విమానాలు బుయిమంటున్నవి. రాజకీయచర్చలెల్లి సాగుచున్నా ఇవన్నీ యథాప్రకారంగానే ఉన్నవి.

పిరూస్‌లో బ్రిటిషు పటాలాలు బాగానే సాగుతున్నవి. లోఫాస్ కోస్టెలాస్ గుట్టమీది ఎలాస్ ప్రబలస్థానం వశపడింది బ్రిటిష్ పటాలాలు ద్విపకల్ప గ్రీసం దాటి లోపలికి ఇంకా చొచ్చుకు వెళ్లినవి. అక్కడ ఉన్న విరోధకుల్ని తుడిచిపెడుతున్నారు. ఎలాస్‌వారు కోస్తాలో చిన్న జట్టును దింప జూచారు గాని సాధ్యం కాలేదు.

నిన్న పగల్లాను రాత్రల్లాను పోరాటం సాగుతూనే ఉంది. ఓమోనియస్ స్క్వేర్ చుట్టూ పోరాడారు.

సాయంకాలపు రైలు మార్గానికి ఉన్న దార్లు రెండూ బ్రిటిష్‌వారు మూసేశారు. ఇతరతరూ ఎలాస్‌వారు ఈ మార్గాన కొత్తజలాలు కూర్చుకుంటున్నారు.

దేశభక్తదళాలకు జనరల్ స్కోబీ షరతులు

ఏథెన్స్, డిశంబరు 16: గ్రీక్ దేశభక్తదళాలతో ఈక్రింది రీతి జీవరతులను జనరల్ స్కోబీ ప్రకటిస్తున్నాడు:

(1) తమకిందపనిచేసే దేశభక్తదళాల వారు యథేచ్ఛగా ప్రవర్తించరని గోరిల్లా నాయకులు హామీ ఇవ్వాలి (2) జనరల్ స్కోబీ ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేస్తేనేగాని ఏథెన్స్‌లో ఏవిధమైన చర్యకు దిగకూడదు (3) సక్యూరిటీ పటాలాలు శత్రు పటాలాలుగానే భావింపబడతవి. (4) గోరిల్లా దళాలన్ని కలసి నేషనల్ యూనియన్ కింద ఏర్పడి ఉభయపక్షాల ఆశయాలకు సహాయపడితేనే వాగ్దానం.

యూరప్‌ను ముక్కలుచేయడం

టెహరాన్ సమావేశంలో నిర్ణయమైందా?

లండన్, డిసెంబరు 17: యూరప్‌ను భాగాలు భాగాలుగా విభజించి బ్రిటన్, రష్యా, అమెరికాలు తలొక భాగంలోనూ ఆధిక్యత పొందడానికి ఆలోచనలు జరుగుతున్నాయని ఆదివారపు పత్రిక 'ఒబ్జర్వర్'లో 'యూరప్ విద్యార్థి' అను పేరుతో ఒకరు వ్రాశారు.

ఈవిభాగపు లేర్పాటు టెహరాన్ విడంబడికలోనే జరిగిందనీ, అది సమగ్రం కాకపోతే కావచ్చునని ఆయనవ్రాశాడు.

ఈ ఏర్పాటు ప్రకారం పోలెండు రష్యా ఆధిపత్యంకిందా గ్రీసు బ్రిటన్ ఆధిపత్యంకిందా ఉన్నదన్నది నిస్సంశయం. ఈ రెండు విషయాలూ టెహరాన్ విధానంలోగల లోపాలన్ని స్ఫుటంగా కనపడుతున్నాయి. ఆయాదేశాల ప్రజల అభీష్టం ఏమిటో తెలుసుకోకుండానే ఈ ఏర్పాటుకు ఒడబడడమే ఈ లోపం.

కాని ఈ ఏర్పాటు అమలుజరగకుండ దరుకోవడం కల్ల. ఇప్పుడుకూడా ఇందుకు అనేక ఆటంకాలు అగపడుతున్నాయి ఇవి మూడు విడుతులుగా ఉన్నాయనవచ్చు.

ఒకటి స్థానికవిరోధం. కొన్ని విషయాలలో ఒక ప్రాంతాన్ని పొరుగు భాగంలో చేర్చకున్నదానికి ఆ ప్రాంతపు ప్రజలు ఇష్టపడవచ్చు. కొన్నిచోట్ల ఇష్టపడకపోవచ్చు. రెండు. స్థానికవిరోధం ప్రబలంగా ఉన్నచోట్ల రష్యా, బ్రిటను పరస్పరం అనుకున్న ప్రకారం జరగడం దుర్ఘటం అవుతుందడంలో సందేహంలేదు.

మూడు. ఇది చాలాప్రధానమైనది. దీని విషయమై ఇంకా ఇద్దరిద్దరనుని చెప్పడానికి వీలులేదు. మూడురాజ్యాల పెద్దలూ ఒక్కమాటమీద నిలిచి ఇదిఇట్లా జరగాలిసిందే అని అంటేతప్ప ఈచిక్కు తీరదు.

ఈ సందర్భంలో అమెరికాస్థితి, రష్యా బ్రిటన్లస్థితి సూటిగా లేదనవచ్చునని, ఆదేశం యూరప్‌లో లేదుకనక, స్థానికవిరోధం ఉన్నచోట్ల మనకు దుఃఖ ఆదేశం మిన్నకుండవచ్చునని, కాని ముందుముందు సక్యతగా ఉండడానికి ఈ విభాగం అత్యవసరం కనక ఆ ఏర్పాటు ప్రకారం విభాగం జరగాలని అమెరికాకూడా అనవచ్చునని అకడు వ్రాశాడు.

మరో ఆకలిచావు

65 సంవత్సరాల మనిషి ఎవరో గుర్తింపబడక, 18 వ తేదీన ఆకలితో చనిపోయినందున శవాన్ని ప్లవరుబజారు పోలీసువారు జనరలు ఆస్పత్రికి పరీక్షార్థంపంపగా ఆకలి జబ్బుచే చనిపోయినట్లు నిర్ణయించిరి.

విమాన విధ్వంస ప్రాక్టీసు

మదరాసులో 19 వ తేదీ రాత్రి 8, 9-30 గంటలలో విమాన విధ్వంసక ఫిరంగుల ప్రాక్టీసుకొరకు ప్రయోగింపబడును.

మదరాసు రేడియో

డిసెంబరు 19 మంగళవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; సా॥ 5-30 రాజంసుందరి. మ॥ 1-40; సా॥ 7-15 వి. హెచ్, భీమశంకరరావు. 2-30 బాలికాపాఠశాల పిల్లల సంగీతం. రా॥ 8-0 విజయమారి వరదరాజ అయ్యంగారు.

మదరాసు 2. (60 98 మీటర్లు) ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 6-50 రంగస్థలంనుంచి కార్యక్రమం. 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 ఆర్. రామస్వామి. 6-0 వి. ఆర్. గోపాలకృష్ణన్ (యోగి) రా॥ 8-0 మదరాసులో వలె. 9-45 టి. యస్. భగవతి రా॥ 10-0 రికార్డులు.

ప్రకటన

హోసూరులో మా ఆస్థిదేన, సచిత్రవార, భారతి పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ కె. యస్. గోపాలకృష్ణచెట్టి గారిని శ్రీ కె. యస్. రామచంద్ర చెట్టి, యం. నరశింహచెట్టి గార్ల స్థానే మా న్యూస్ వెండరుగాది. 17-12-1944 తేదీనుండి నియమించినాము.

మేనేజరు.

నోటిఫికేషన్

డిపార్టుమెంట్ ఆఫ్ యిండస్ట్రీస్ అండ్ కామర్సు, మదరాసు.

1943 మద్రాసు సిల్కుకంట్రోల్ ఆర్డరు క్లాజు 3 (VII) క్రింద ప్రకటింపబడినది.

కొల్లెగల్, గవర్నమెంటు సెంట్రల్ సిల్కు డిపోయందున్న ముడిపట్టు 22-12-1944 తేదీయున్నూ, తరువాతి రోజులలోను, ప్రతిరోజు పరులు 12 కొల్లలకు ప్రారంభించి, బహిరంగవేలములో అమ్మబడును. అమ్మకము మరతులు, అమ్మకమునకు దొరకు పట్టు మొత్తము కొల్లెగల్, సెరికల్చరల్ యెక్సుపర్టుగారినుండి తెలిసికొనవచ్చును.

ఏ. ఖలీలి,
కంట్రోలరు,
(డైరెక్టర్ ఆఫ్ యిండస్ట్రీస్ అండ్ కామర్సు.)

Diamond Ready Dyer Dyes fast and sh

మీ గాయమును డిస్ ఫెక్టొసిల్‌తో కట్టుకట్టుడు.

ఓపిల్సు ఆదర్శమైన విషనివారకమందు

చిన్న గాయములు, బొబ్బలు, గీసుకొనుట వగైరాలకును, దోమకుట్టులు, అంటు జబ్బులు మొదలైనవాటికిన్ని దాక్టర్లచే విశేషముగా శిఫార్సు చేయబడినది. నెం. 8

లోషన్‌గాను జిగటగాను దొరకును.

THE ORIENTAL PHARMACEUTICAL INDUSTRIES, LIMITED.
FACTORY :- MAHIM, CITY OFFICE :- 45/47, APOLLO ST, FORT, BOMBAY.
MANAGING AGENTS :- VASANTILAL KANTILAL & CO., LIMITED.
కెమిస్టు లందరివద్దగాని, దిగువనుండిగాని దొరకును.
మద్రాసు యేజంట్లు: విజయ కార్పొరేషన్, 117, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.
మైసూరు, కూర్గు ఏజంట్లు: బెంగుళూరు మెడికల్ హాల్, అవెన్యూరోడ్, బెంగుళూరుసిటీ.

మదనమంజరి మాత్రలు

అరవీడు—కె. వెంకటేశ్వర్లు.
అనంతపురము:—పై. శాంబయ్య, జార్జిపేట.
అమలాపురము:—శ్రీ సత్యనారాయణ మెడికల్ స్టోర్సు.
బెజవాడ:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు, పార్కురోడ్డు.

అవి ఎప్పుడును సంతోషముగా నున్నట్లు తెలియుచున్నవి. మీరుకూడ వాని వంటి ఎక్కువ సంతోషముగా నుండవచ్చును. ఆరోగ్యమే మహాభాగ్యము. ధనముండియు, ఆరోగ్యము లేనియెడల అది వాసనలేని పుష్పమువలె సమానము.

మదనమంజరి మాత్రలు

మిమ్ములను ఎల్లప్పుడును సంతోషముగాను, ఆరోగ్యముగాను ఉండునట్లు చేయును. ఈ మాత్రలు రక్తమును పుష్టిపరచి, వృద్ధిపరచును, అజీర్ణ వ్యాధులను పారద్రోలి, సుఖ విరేచనమును కలుగచేసి, వృద్ధులకుకూడ యౌవనము చేకూర్చును. డబ్బా రు. 1-4-0.

డిస్ట్రిబ్యూటర్సు:
విజయా కార్పొరేషన్ లక్ష్మీ బిల్డింగు, సర్ విఠోష్టా మేటా రోడ్డు. బొంబాయి.
655

లోకల్ ఆఫీసు:-117, ఆర్మీనియన్ వీధి, జి. టి. మదరాసు.
బ్రాంచి ఆఫీసులు: కొచ్చిన్ జాన్, అవనాశి వీధి, కోయంబత్తూరు, వలియా బిల్డింగు, పట్టన్‌చెరి. కొచ్చిన్. 93. కలాస్ పాల్యం, బెంగుళూరు సిటీ.

ఈ ట్రేడ్ మార్కును గమనింపుడు

బిడ్డలకు అత్యావశ్యకమైనది ఉడ్ వర్డ్స్ గ్రైప్ వాటరు

WOODWARD'S GRIPE WATER
keeps baby well

"పాములతో పోరాడు" గుప్పెడులచే అనవైన వుడ్‌వర్డ్సు గ్రైప్‌వాటర్. బాలబాలికలు బిడ్డలక్షేమం కొరకై తల్లులు దీనిని బాగా గమనించవలెను.

I-WW112-117 TEL W. WOODWARD LTD. LONDON, ENGLAND.

ఇల్లూరు పాఠశాల భవనం

గ్రామస్థులు కట్టించారు

అనంతపురం, డిసెంబరు 12: అనంతపురం తాలూకా ఇల్లూరు గ్రామంలో గ్రామస్థులందరూ కలిసి కట్టించిన పాఠశాల భవన గృహప్రవేశోత్సవం మొన్న జరిగింది. ప్రాంతీయ ప్రముఖులు అనేకమంది విచ్చేసినారు. శ్రీ కల్లూరు వెంకటసుబ్బారావుగారున్నూ, శ్రీ మూలా నారాయణస్వామి గారున్నూ వచ్చినారు.

శ్రీ జి. వెంకటరెడ్డిగారి అధ్యక్షతన సభజరిగింది. విద్యాప్రాముఖ్యం గూర్చి ఉపన్యసిస్తూ గ్రామజీవితములో ఇదొక నూతన ఘట్టము. గ్రామస్థులు దరూ కలిసి తమ పిల్లల చదువుకోసం భవనంకట్టి చిల్లాబోర్డువారి వశముచేశారు. ఇందుకు అధికారవర్గంవారున్నూ తగినశ్రద్ధ తీసుకొని ఈ పాఠశాలను ఈ ప్రాంతాలకు కేంద్రపాఠశాలగా చేయవలెను అని ఆశిస్తున్నాను అని చెప్పినారు.

శ్రీ కరణం నరసప్పగారు గ్రామస్థుల తరపున పాఠశాలభవనాన్ని జిల్లాబోర్డువారి వశముచేసినారు. జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ పి. లక్ష్మయ్యగారు గ్రామస్థులను ప్రశంసించినారు. పాఠశాల భవనానికి శ్రీ చిన్నపరెడ్డి స్మారక పాఠశాల అని పేరుపెట్టినారు. శ్రీ చిన్నపరెడ్డిగారి ఛాయాపటాన్ని శ్రీ పి. రామాచార్యులుగారు బహిరంగపరిచినారు. శ్రీ కల్లూరు సుబ్బారావుగారు విద్యాప్రయోజక ప్రసంగం చేశారు.

1942 ఆగస్టులో జయిలుకు పోయి నాల్గురోజుల క్రిందటనే విడుదలయిన శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఉపన్యసిస్తూ "నా తండ్రిగారిపేర భవనము నిర్మించినంతమాత్రాన గ్రామస్థులు తృప్తిపడి ఊరుకుండరాదు. దీన్ని కేంద్రపాఠశాల చేసేవరకున్నూ గ్రామస్థులు నిద్రపోరాదు. అంతేకాదు. మనపిల్లల చదువుతోనే కాదు, మన గ్రామములో మద్యపానము అనేది లేకుండాపోవలెను. ఇదే మాతండ్రిగారి ఆత్మకు తృప్తికలుగుతుంది" అని చెప్పినారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సి. వి. రామారావుగారు పాఠశాల పుట్టుపూర్వోత్తరాలను గురించి చెప్పినారు.

చోడవరపు దేవళరాజుగారు

బెజవాడ, డిసెంబరు 14: శ్రీ చోడవరపు దేవళరాజుపంతులుగారు పరమపదించినారు. వీరి వయస్సు 75 సంవత్సరముల పైన ఉంటుంది. వీరు నిరాన్నప్రదాతలు. బెజవాడ గవర్నరుపేటలో ఒక శివాలయము ఒక విష్ణ్వాలయము కట్టించినారు. ఒక సత్రాన్ని కట్టించినారు. పరమ ధార్మికులు. చాలా మామూలు స్థితిలో బయలుదేరి స్వప్రయోజకత్వముతో అపారధనార్జన చేసినారు. నిరాడంబర జీవులు. వీరి మరణముతో బెజవాడ బ్రాహ్మణులకు కాపుకి తీరని కొరత ఏర్పడ్డది.

శతవృద్ధిని మరణం

శ్రీ కొత్తచెరువు గంగిరెడ్డిగారు స్వర్గస్థులయినారు. వీరు 130 నూట ముప్పయి సంవత్సరాలు జీవించినారు. ఆఖరువరకున్నూ మంచి వ్యక్తితో ఉన్నారు. శ్రీ శారదా సురభినాట్యమండలి యజమానులు శ్రీ వరదరాజ గోవిందరావుగారు వీరి అల్లుళ్లు. శ్రీ రెడ్డిగారు నాలుగు తరాలు చూచినారు. వీరి కొమార్లు నలుగురు. మనుమరాండ్రు ఆరుగురు వీరి మనమలు మనమరాండ్రుమునిమనమలు మునిమనమరాండ్రు వీరి సంతతి అందరూకలసి యాభైమంది. వీరి ఆశ్వాసాంత సమయానికి సజీవులయి ఉన్నారు. వీరు వేలూరు ప్రాంతములో ఉన్న పోలిసానిపల్లె అగ్రహారములో స్వగృహములో నవంబరు నెల 29 వ తేదిన స్వర్గస్థులయినారు.

3,200 రూపాయిల విరాళం

నెల్లూరు, డిసెంబరు 14: నెల్లూరు బీదపనివారల సహాయ సంఘమువారు బీదపనివారికి చౌకధరకు బియ్యం విక్రయించుటకు వ్యాపారస్థులవద్ద మూరు (యిరవది వేలు) రు. 20,000/ లు కనూలంపరచి బీదపనివారలకు మూరు రు 16 800/ నష్టంతో చౌకధరకు బియ్యం సహాయముచేసి నిల్వవుండు మొత్తం సదరు బీదపనివారల సహాయసంఘము పేర రు. 3,200/ లు నెల్లూరు మండల గోరక్షణ సంఘమువారికి ధర్మము యిచ్చినారు.

శ్రీ బులుసు సాంబమూర్తిగారి కార్యక్రమం

శ్రీ బులుసు సాంబమూర్తిగారు 17 వ్రతసంతపాలెం చేరుతారు. బొంబాయి రాయలసీమ క్షామ నివారణ సంఘమువారి యాజమాన్యమున గాంధీజీ చమర్ఖా సూత్రాల ననుసరించి నిర్మాణ కార్యక్రమ కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేస్తున్నారు.

అక్కడనుంచి కల్లూరువెల్లి 21 తేదీ మద్రాసుచేరుతారు. 23 తేదీ మద్రాసులో పురోహితుల అభిమానులవద్దకు అధ్యక్షతన సమావేశమై బయలుదేరి ఛార్వారు కర్నాటక్ ఏకీకరణ సమావేశానికి వెడతారు.

గుంటూరు జిల్లా ఆంధ్రమహాసభ

డిసెంబరు 23, 24 వ తేదీలలో

గుంటూరు, డిసెంబరు 14: గుంటూరు జిల్లా ఆంధ్రమహాసభ డిసెంబరు 23, 24 వ తేదీలలో నడిపల్లి నరసింహారావు గారి అధ్యక్షతక్రింద పత్తిపాడులో జరుగనుందనీ, వయ్యూరు కుమార రాజాగారు సభకు ప్రారంభోత్సవం జరుపుతారనీ కార్యదర్శి ఆదివారాయణకు తగిన ప్రాస్తుతాలు. ప్రతినిధులుగా రాదలచిన వారు, తీర్మానాలను ప్రతిపాదించదలచిన వారు ఈ నెల 20 వ తేదీ లోపుగానే కార్యదర్శి పేర వ్రాయాలి.

నాగభూషణంగారి వర్ధంతి

బెజవాడ, డిసెంబరు 15: ఈ ఉదయం శ్రీరామలింగాంబామల్లేశ్వరాంధ్రగ్రంథాలయములో శ్రీ కోట నాగభూషణంగారి వర్ధంతి జరిగింది. అనేకమంది నాగభూషణంగారి గుణగణాలనుగురించి ప్రశంసించినారు. వారి పిల్లలు గ్రహస్థుల నిర్దేశముగాను మున్సిపాలిటీవారితో సంప్రదించడానికి ఒక ఉపసంఘము ఏర్పడ్డది.

హిందూ లా సవరణ

రాజమండ్రి స్త్రీల అంగీకారము

రాజమహేంద్రవరం, డిసెంబరు 15: శ్రీ కటంధంపాటి పద్మనారాయణగారు ఎం. ఏ. బి. యల్. వారంవారి సత్రములో స్త్రీల ప్రత్యేకసభలో స్త్రీల హక్కులనుగురించి రావు కమిటీవారి సూచనలను గురించి ఉపన్యసించినారు. శ్రీ బత్తుల కామాక్షమ్మగారు, శ్రీమహీధర సీతాదేవిగారు రావుకమిటీవారి సూచనలను అంగీకరించవలెనని ఉపన్యసించి తీర్మానాలు చేసినారు.

ఉప్పుధర నిర్ణయం

నెల్లూరునుండి వంక లక్ష్మీనారాయణగారి రాయులు వ్రాయుచున్నారు:

మద్రాసు ప్రభుత్వమువారు ఉప్పు ధరలు జిల్లాలవారీ నిర్ణయించి పత్రికలలో ప్రకటించినారు. యీ ధరలను ప్రభుత్వమువారు మార్పుచేయకుండా తినుటకు ఉప్పు కల్లు గూడా దొరకని పరిస్థితి యేర్పడుతుంది ఉప్పు నుంచి భూములైనచో ఒక యకరమునకు 1800 మణుగులకు పైన పడకాదు. పశువులకు మేలుకీకభూములు పనకుటున చూచిన యకరమునకు 1500(ఏలాటి ఈతిబాధలు లేనిచో) మణుగులు పడును. ఒక యకరమునకు సేద్యపు ఖర్చులు పూర్వము రు. 250-0-0 లు అగుచుండుండియిప్పుడు రు 1000-0-0 అగుచున్నది. గవర్నమెంటువారు నిర్ణయించిన రేటు ప్రకారం రు 750-0-0 అమ్మగలవచ్చును పోగా రైతు రు 250/-లు యెరువు పెట్టవలసి వస్తున్నది గాన ఉప్పు పండించువారెవరైనా ఉందురా? యనునది సందేహం ఉప్పుకల్లు ప్రతిదీనికి అవసరమైన వస్తువుగాన సర్వనాశకరం తప్పదా?

గుంటూరు జిల్లా గ్రామాలలో కిరసనాయిల్ సరిగా సరఫరా కాకుండా ఉంది రైతులు దీపము అయినా పెట్టుకోకుండా చాలా యిబ్బందిపడుచున్నారు. జనవరి ఫిబ్రవరి మాసాలలో మరణాల్లు జరుగుతవి. అప్పుడు తప్పకుండా రైతులకి లాంతర్లు ఉపయోగించాలి. అందుకు అధమము రెండు పయిట్ల కిరసనాయిల్ అయినా ఒక్కక్క రైతుకు కావలసి ఉంటుంది. ఈవిషయములో ప్రభుత్వమువారు శ్రద్ధతీసుకోవాలని గుంటూరు జిల్లా రైతులు తెలియజేస్తున్నారు.

చినగంజాం చుట్టుపక్కల 18 పాలెములలో జనములంతా రాగిపటాల్ల జీవనం చేస్తున్నారు. ఆ రాగి పాడయిపోనివారికి కొరుకుండదు. అక్కడపండే రెండోపంట ఉప్పుపెక్కటే. ఆ రాగి పంటకు ఈ రోజులలో సర్టిఫికెట్ ఆఫ్ అప్రూవలు యివ్వనే బ్రతుకుతుంది. ఇంకా ఈ ఎరువును ప్రభుత్వమువారు దిగుమతి చేయలేదు. ప్రజలు తహతహలాడుతున్నారని తెలుస్తూఉంది.

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న శ్రీ ఇచ్ఛాపురపు రామకృష్ణరావుగారు గొప్ప జీవనమీద బందరు ఆంధ్రాసమితి ఫిక్స్ కంపెనీకి పోదలచి విశ్వవిద్యాలయములో తమ పదవికి రాజీనామా యిచ్చినట్లు తెలుస్తూంది.

కర్నూలులో ఉప్పెపల్లి నారాయణ అనే అతను ట్రంకుపెట్టెలను ఎక్కువ లాభాలకు అమ్మినాడనే నేరానికి జిల్లా మేజస్ట్రేటు 180 రూపాయలు జుర్మానా వేసినాడు. జుర్మానా కెల్లి చదవకోతే లోమ్మిదివారాలు శిక్ష అనుభవించాలి.

గుంటూరుజిల్లా పత్తిపల్లి తాలూకా అచ్చమ్మపేట గ్రామములో చేనేత పారిశ్రామిక సంఘమువారు సమావేశము అయినారు. శ్రీమస్తారి కుటుంబరావుగారు చేనేత పరిశ్రమగురించి నూలు రేమనింగుమరించి నేతబట్టల అభివృద్ధిని గూర్చి మాట్లాడినారు. చేనేత పారిశ్రామికుల సంఘము ఏర్పాటుచేశారు.

ధాన్యంధరలు - మదరాసు ప్రభుత్వవైఖరి

రంగాగారి విమర్శ

ప్రొఫెసర్ రంగాగారు యిట్లు ప్రకటించుచున్నారు:

మదరాసు ప్రభుత్వంవారి ధాన్యంధరల నిర్ణయ విధానంగూర్చి నేను గత రెండు రోజులలో అడ్వైజరులతో సంప్రదించితిని. రయితులు ధాన్యరూపంలోగాని, బియ్యంరూపంలోగాని ఇచ్చుటకును, రిక్విజిషను చేయుటకు ముందు బజారులో అప్పటి ధరకు విక్రయించుటకు అనుమతించుస్వేచ్ఛ విషయములందు నాతో ఏకీభవించుచున్నారు. కాని యితరవస్తువుల ధరలు పెరుగుచున్నందున దానికనుగుణ్యంగా రయితుల ధాన్యం ధరలు కూడ పెంచుట మాని రయితు ప్రతికూలవైఖరి ఎందు కనుసరించుచున్నారో తెలియకున్నది. ఈ వైఖరికే కేంద్రప్రభుత్వవైఖరికి విరుద్ధంగానున్నది. గ్రామాలలోను, పట్నాలలోనున్న పేదతరగతులకు ఆహారం సప్లయి చేయుటకు ధనసహాయం చేయుచు రయితులకు సహాయం కలయిన అధికధరలు యిస్తుమని కేంద్రప్రభుత్వం వారు కేంద్రశాసనసభలో భరోసా యిచ్చిరి. కాని మదరాసు ప్రభుత్వంవారు మాత్రం పట్నాలలో నుండే పేదజనంకి అందుబాటుగ నుండేటట్లు ధాన్యం ధరలు తక్కువగానుంచి రయితు ప్రతికూలవైఖరనుసరించి పక్షపాతం చూపుచున్నారు; పేదవారికి ఆహార సప్లయి చేయ ధనసహాయం చేయలేదు; యుద్ధంవలన ప్రభుత్వ చర్యలవలన కరువు భత్యాలవలన లాభంపొందిన మధ్యతరగతివారికి చవుకగా ఆహారం లభించేటట్లు చేయకుండుటట్లు పత్రికలు ప్రజలు ఆందోళన చేయాలని విన్నవించుచున్నాను.

ధరల హెచ్చింపు

రంగాగారికి ఫుడ్ కంట్రోలరు హామీ

మద్రాసు, డిసెంబరు 15: ప్రొఫెసరు రంగాగారు నిన్న రేడియలు ఫుడ్ కంట్రోలరు కరుణాకర మీనన్‌గారితో కలిసి మద్రాసు రాజధాని ఆహారధాన్యముల ధరలు సరఫరాల విషయమై చర్చించిరి. బియ్యము ధర మణుకు ఒకటికి రు 8-8-0 నుంచి రు 9-0-0 లకు పెంచడమునకు మీనన్‌గారు ఆలోచిస్తామన్నట్లును, ప్రస్తుతం మలబారుకు సరఫరా అగుచున్న బియ్యము చెడిపోయి కంపుగొట్టుటవంటివి సప్లయి అవుతున్నవనిన్ని ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుటకు అంటువ్యాధులను పెంపొందించకుండా వుండేందుకుగాను మంచికపు ధాన్యాన్ని మలబారుకుపంప ఏర్పాటు చేయవలసినదని రంగాగారు కోరగా అందుకు కరుణాకర మీనన్‌గారు తనుచర్య పంటనే తీసికొనేందుకు ఏర్పాటు చేస్తానని వాగ్దానము చేసినట్లు తెలియుచున్నది.

రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వమువారు నిర్ణయించిన మిలుకే యీయవలెనని నిబంధన రైతులకు యిబ్బందిగ వున్నందున అనిబంధనను తొలగించి రైతులు సులభాటుగా వుండేటటువంటి మిల్లుకు ధాన్యాన్ని సరఫరా చేయుటకు, సౌకర్యము కలుగచేయుటకు ప్రభుత్వమువారు సుముఖంగా వున్నట్లు తెలియుచున్నది.

సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు పిట్టల శర్మశాస్త్రిగారి షష్టిపూర్తుత్సవాలు రెండ్రోజులలో గుంటూరులో జరుపదలచినట్లున్నూ అందు కొక సన్మానసంఘము ఏర్పడినట్లున్నూ అందుకు అందరూ తోడ్పడవలెనని శ్రీ విజయూరి వరద రాజులు అయ్యంగారు గుంటూరునుంచి తెలియజేస్తున్నారు.

అమ్మబడును

ఆయిల్ మిల్లు ఎక్సుపెల్లర్సు

వాటిసామానులు, స్టీల్ క్లాత్ వగైరాలు సరసమైనధరలకు మార్వాడీ దొరకును.

చుండూరు సీతారామయ్య,
ప్రొపయిటరు:
శ్రీ కుసుమ హరనాథ ఇంజనీయరింగు కంపెని, బెజవాడ.

HONEY
Naturestonic
FOR YOU & OLD
PLANTERS COFFEE PROPAGANDA
GUNTUR. BRANCHES ALL OVER ANDHRA

7,000 నయమయినవి

టాన్‌సినాల్
TONSINOL



గొంతుకండలకు (టాన్‌సిల్సు)
శస్త్రచికిత్స లేకుండా

40 దినములకు రు. 9, 20 దినములకు రు. 5
పోస్టుఖర్చులు వేరు.
టాన్‌సినాల్ అన్నిచోట్ల దొరకును.
టాన్‌సినాల్ లెబరేటరి,
53, గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు.
బ్రాంచి: 2/15, వీరపెరుమాళ్ వీధి, మైలాపూర్.

మీ అదృష్టంలో ఏమి వ్రాసివున్నది?

మీరు వచ్చే సంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే వచ్చే కార్డుమీద మీయొక్క అడ్రసు, ఎదోవక పువ్వుయొక్క పేరూ వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండు నెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడుదొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతులసౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగండ్లి, భూమి లేక ఆస్తిరక్షణ సుఖము, ఎవరితోనైనా కొత్తస్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవశంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీకార్డు చేరినతేదీ లగాయతూ వచ్చే సంవత్సరంలోపల ఘటిల్లేవాటినీ వివరంగా అనగా మాసక్రమముగా వర్షఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పావలాకు వీ. పీ. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షలనే తెలుస్తుంది మేము జ్యోతిష విద్యలో ఎంతగట్టివాళ్లమైందీనీ! ఇది తప్పరి రుజువుచేస్తే ఇచ్చిన కిమ్మతు డబ్బు వాపసు చేస్తాం. 4 (2-91)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P. M.) Jullunder City.

నౌకాబలానికి కళ్లు, చెవులు వీరే

ఆర్. ఐ. ఎన్. లోని సిగ్నల్‌మెన్, టెలిగ్రాఫిస్టుల సామర్థ్యం మూలంగానే భారత నౌకాబలం నేడు మన కోస్తాలను సంరక్షిస్తూ, ఇండియా యుద్ధకృషికి అతి ముఖ్యమైన ప్రధాన రహదారులను కాపాడగలుగుతున్నది. దృఢకాయులు, విద్యావంతులు అగు యువకులు సిగ్నల్‌మెన్‌గాను, టెలిగ్రాఫిస్టులుగాను తరిఫీదు కాదలచినవారు వెంటనే మాకు కావాలి. యువకులు ఈ అపూర్వావకాశాన్ని ఉపయోగించుకుని, ఇట్టి సాంకేతిక విద్యలో ఉచితంగా ఒకటోరకమైన తరిఫీదుపొందినచో, వారు మున్ముందు పెద్దపెద్ద ఉద్యోగాలు నిర్వహించడానికి యోగ్యతకలిగి వుంటారు.

జీతం:—సాధారణ సిగ్నల్‌మెన్‌కు, టెలిగ్రాఫిస్టులకు ప్రారంభవేతనం నెలకు రు. 60/- నుండి క్రమేణా రు. 110/-వరకు హెచ్చుతుంది.

వయఃపరిమితి:—17½ మొదలు 26 సంవత్సరాల మధ్యవయసు వుండాలి.

విద్య:—మెట్రిక్యులేషన్, లేక తత్తుల్యమైన పరీక్ష, మంచి దస్తూరి, బాగా ఇంగ్లీషు వ్రాయగలిగి వుండడం ముఖ్యం.

అభివృద్ధికి అవకాశాలు:—సామర్థ్యం, సత్ప్రవర్తన, నాయకత్వ శక్తి బట్టి హెచ్చు జీతంతో పై పదవులలోనికి ప్రమోషన్ పొందవచ్చును. వారంట్ రాంకులలోనికి ప్రమోషన్లై, తదనుగుణంగా నెలకు రు 300/- మొదలు రు. 450/- వరకు జీతం సంపాదించే అవకాశం కూడా వుంటుంది

అలవెన్సులు:—మంచి జీతంతోపాటు సిగ్నల్‌మెన్‌కు, టెలిగ్రాఫిస్టులకు ఈ క్రిందివికూడా లభిస్తాయి: ఉచితంగా దుస్తులు, ఆహారం, వసతి, వైద్యసౌకర్యాలు... డెఫర్డు వేతనం...సత్ప్రవర్తన వేతనం...అదనపుడ్యూటీ అలవెన్సు... చేటా...ఎక్స్ పాట్రియేషన్ అలవెన్సు...అదనపు అలవెన్సులు - ప్రత్యేక పరిజ్ఞానాన్ని బట్టి...ఉచిత ప్రయాణ సౌకర్యాలతో సెలవు.

ఆర్.ఐ.ఎన్
భారతనౌకాబలం

పింఛనులు:—పెన్షనులు 15 సం॥ల సర్వీసు తరువాత యివ్వబడును అంగవైకల్య పింఛను, కుటుంబీక పింఛను, కుటుంబాలకు విరాళాలు, మొదలైన సదుపాయాలు అంగవైకల్యముగాని, మరణముగాని నౌకాధికారిగమున సంభవించినప్పుడు యివ్వబడును.

మదరాసు:—పుదుచేటలైన్సు, మౌంట్‌రోడ్డు,
బెజవాడ:—బందరురోడ్డు.
విశాఖపట్టణం:—ఆంధ్ర యింజనీరింగ్ వర్క్సు బిల్డింగ్సు,
A. A. A. 707. విశాఖపట్టణము (వాల్తేరు ఆర్. ఎన్.)

PASSING SHOW

మీ ఆరోగ్యంకోసం

ప్యాసింగ్ షో

వాడండి

ప్యాసింగ్ షో సిగరెట్లు శ్రేష్ఠమైన టానిక్. అలసిన నరములను సేద దీర్చి ఆరోగ్యమును చక్కబరచును. అని వాడితే పొగపీల్చే ఆనందం అధికంగా అనుభవించెదరు.

ప్యాసింగ్ షో

10 సిగరెట్లు 2½ ఆణాలు.

'/PS/81

మా రబ్బరు వస్తువులు

డ్రైయింగ్ డిష్
వేడినీళ్ల సంచులు
మంచుగడ్డ సంచులు...
గాలి తడగలు
గాలిచుట్టలు, కూషనులు
సర్జికల్ తొడుగులు
వగైరా.



మంచుగడ్డ సంచి. వేడినీళ్ల సంచి.

మా డక్ బాక్
వాటర్ ప్రూఫుల మాదిరి
నాణ్యతనములో సాటిలేనివి.

బెంగాల్ వాటర్ ప్రూఫ్ వర్క్స్ (1940) లి॥

ఫ్యాక్టరీ & హెడ్ఆఫీసు:—పనిహాటి, 24 పరగణాలు, (బెంగాల్)
కలకత్తా :: నాగపూర్ :: బొంబాయి.

బరువెక్కించుకొనుట

ఫ్యాక్టరీ ప్లాంటు, టెరిపోసులు, ట్రాన్సుపోర్టు, అన్ని యుద్ధరాలపు జడువులు మోస్తున్నవి. నేటి పరిస్థితులలో అనివార్యమైన విశేషవాదకమునకు యింపీరియాలైర్లు జయప్రదముగా జవాబు చెపుతున్నవి.

INDIA TYRE & RUBBER COMPANY (INDIA) LTD

మెట్టసాగుకు కట్టలపని

తెన్గుదేశం అంతటా జరగాలి

ప్రభుత్వపథకము ప్రయోజనరహితం

శ్రీనివాసశిరోమణి

ఒక జత ఎద్దులతో పది యకరాల మెట్టసాగు సులభముగా చేయవచ్చును. జత ఎద్దులూ ఒక గేదే కాకపోతే ఒక ఆవూ ఒకటి అరా దూడలు సాలుకు 6000 పౌన్లు ఎరువును ఇస్తవి. ఇంత ఎరువూ ఒక్క యకరానికే సరిపోతుంది. అంతేకాదు, పదును అరిపోతే ఈ ఎరువు ప్రయోజనమున్నూ సున్నాయే. కట్టలువేసే పద్ధతిని అవలంబించేట్లయితే పదును సాలీనా ఉంటుంది. ఎరువు వేసిన సంవత్సరమూ ఆ తరువాత రెండు సంవత్సరాల వరకున్నూ భూమి సారవంతముగా ఉంటుంది. అందువల్ల మూడు సంవత్సరాలలోనూ పది యకరాల భూమినిన్నీ అత్యంత సారవంతము అయ్యేట్లు చేయవచ్చును.

యుద్ధానంతరవ్యవసాయాభివృద్ధిస్కీము లలో మదరాస్ప్రాంతములో సాగు అయ్యే భూమికి కట్టలు వేయడముకోసము ప్రతి సంవత్సరము 85 లక్షలు ఖర్చుపెట్టవలెన అని నిర్ణయించినారు. విశాఖపట్నము, బళ్లారి జిల్లాలలో ఈపని ముందుగా ఆరంభించవలెను అనికూడా చెప్పినారు.

మదరాస్ప్రాంతములో దక్షిణజిల్లాల సంగతి అంతగా తెలియదు. కాని పన్నెండు తెలుగుజిల్లాలలోనూ ఒక్కసారిగానే ఈ పద్ధతిని అవలంబించవలెను ఈ కట్టలువేసే పద్ధతిని ఏజిల్లాకు ఆజిల్లాకు ఆరంభించము అనేది దేశము చూచి గర్జయించినట్టుగా లేదు కేవలము వ్యవసాయ శాఖవారు ఆయా ప్రాంతాల ఫారములలో చేసిన పరిశోధనలను కొయిలాలమీద చూచి ఇది అవసరము అని నిశ్చయముచేసుకొన్న తీర్మానము మాదిరిగా కనబడుతున్నది.

పదును ఆరిపోకుండా చేయడానికిన్నీ కురిసినదానిని వృథా పోనీయకుండా చేయడానికిన్నీ ఈ రెంటికన్నా ఎరువును పొలములలో పొదుపుగా వాడుకొనే పదుపాయము కోసమున్నూ ఈ పద్ధతి ప్రపంచములో రైతులు అవలంబించినారు. ఈస్టు ఇండియా కంపెనీవారు వచ్చేవరకున్నూ అంటే తెలుగుజిల్లా వ్యవసాయం భ్రష్టము అయిపోయేవరకున్నూ తెలుగువారు అత్యుత్తముగా ఈపద్ధతిని అవలంబించినారు. క్రిందటి నూటయాభై సంవత్సరాలలో ఈ పద్ధతి తెలుగుదేశములో సంపూర్ణముగా పోయింది. ఈ వాడు రైతులకి ఒక గొప్ప వింతగానూ తోచవచ్చును.

పన్నెండు తెలుగు జిల్లాలలోనూ నాలీ వారి సేద్యము సగటున 30 అంగుళాల కన్నా యెక్కువ ఉండదు ఈ మాత్రము నీరు ఒక విధముగా ఆశించినే ఏ పైరుకున్నూ సాపోదు. అయితే ఇంతే వాన అయినప్పటికిన్నీ ఈ నీటిని వృథా పోనీయకుండా భూమి అంతటా పారేట్లు చేయగలిగేటట్లయితే ఏపైరు అయినా ఫలవంతము అవుతుంది ఇందుకు ఏ పొలానికి ఆ పొలముకు కనీసము అర్ధఎకరము యెత్తున కట్టలు వేయవలెను. ఎకరానికి మూడు మళ్లు చేయవచ్చును లేకపోతే 4 మళ్లుగానూ చేయవచ్చును. వాటన్నిటిని ఈలకు చేయవలెను. అటా చేసినందువల్ల మళ్లలో నీరు ఎక్కువ నిలవ ఉంటుందేమోనని తోచగానే వదిలివేయవచ్చును. ఈ పద్ధతిని మద్రాసు ప్రభుత్వ వ్యవసాయ శాఖవారు హగరి ఫారములో అవలంబించి చూచినారు. చక్కని ఫలితములే వచ్చినవి. అయితే ఈ పద్ధతిని ఒక్క ఫారములో చేసినట్లు దేశము అంతటా చేయడానికి వీలులేదు

చేలమీద ఒకప్పుడు కాలసినదానికన్నా ఎక్కువనీరు ఈ పద్ధతివల్ల నిలుస్తుంది. అప్పుడా నీటిని బయటికి పారగొట్టవలెను. బయటికి పారగొట్టవలెనంటే ఆ నీరు అంతా పోవడానికి నీటిజాళ్లుగానీ ఏర్లుగానీ ఉండవలెను. అందువల్ల రైతు తన పొలానికి ఎ.తఖర్చు అయినా చేసి కట్టలు వేసుకోవచ్చును. కాని నీరు బయటికి పోయేవారు లేకపోయేట్లయితే ఈ పద్ధతి నిష్ప్రయోజనము అయిపోతుంది.

ఇందుకు ఇప్పుడు భూమిమీద ఉన్న నీటిజాళ్లనూ ఏర్లనూ ముందుగా వారు చూచి ఎంతెంతనీటిని ఏ ఏ ప్రాంతమునుంచి ఆ నీటిజాళ్లలోకి ఏర్లలోకి వదలవలెనో చివరకు సముద్రములోకి ఎ.తనీటిని వదలవలెనో నిర్ణయించినతరువాత ఈ పద్ధతిని ఆచరణలో పెట్టవలెను. ఇందుకు ఈ నీటిజాళ్లూ, ఏర్లూ ఏ జిల్లాని ఆ జిల్లాలోనే తిరుగుతూ ఉండలేదు. ఒక జిల్లాలోనుంచి ఇంకొక జిల్లాలకి పోతూ ఉన్నవి. దత్తమండలాలలో భూమిమట్టము సముద్రమట్టానికి నూరు అడుగుల మొదలు కొని రెండు వేల అడుగుల వరకున్నూ ఉన్నది. ఇక సర్కారులలో సముద్ర మట్టము కన్నా తక్కువగా ఉండి పడమటికి పోయినకొద్దీ మూడు వందల అడుగుల వరకున్నూ ఉంది. ఈ మట్టము ఒక క్రమములో లేదు. అందువల్ల నే కర్నూలుజిల్లా కంభము చెరువు పొర్లుగా బయలుదేరిన గుండ్లకమ్మ అనే నీటిజాలు [illegible] జిల్లాకు పోయి నెల్లూరుజిల్లానుంచి గుంటూరుజిల్లాకువచ్చి ప్రవహించి సముద్రములోకి పోయింది. ఇదేవిధముగా అనేక నీటిచార్లు ఉన్నాయి ఆయా జిల్లాలలో ప్రవహించినవి. ఈజాల్లన్నూ ఏర్లన్నూ ముందుచూచుకోకుండా పొలాలకు కట్టలువేసే పద్ధతిని అవలంబించడము ఆపందర్భము ఇందుకు సాలీనా 85 లక్షలు ఖర్చన్నూ వ్యర్థము అయిపోతుంది. ఏమనీ చేయనిస్థితి ఏర్పడుతుంది

ఈ సందర్భములోకి ఏయింజనీర్లు ఏ ఏ విధముగా సర్వాలు వేసినారో తెలియదు. ప్రసిద్ధ ఇంజనీర్లను సంప్రదించినా చెప్పకుండా ఉన్నారు. ఇదంతా వ్యవసాయ నిపుణులు కమిటిలో మాట్లాడితే మూర్ఖపు తీర్మానచేసిన పక్షము మాదిరిగా కనబడుతున్నది.

సాగుకు లాయకులయి యీ నాడు సాగుకాకుండా ఉన్న భూమి ఎంత ఉందో ముందుగా అంచనా వేయవలెనని నిర్ణయించినట్లుగా ఈ పథకానికి యుద్ధము అయ్యేలోపుగా పనిచేస్తే మద్రాసు తెలుగుజిల్లాలలో ఉన్న నీటిజాల్లనూ ఏర్లనూ ఆయాజిల్లాలలో భూమి కట్టాలను సర్వేచేసి కట్టలువేయడానికి రైతుభాగము ఎంత సర్కారు భాగము ఎంత అని నిశ్చయము చేయవలెను కాని ఇందుకు సాలీనా 85 లక్షలు ఖర్చు అంటే లోపులకు గిట్టుబాటు అవుతుందని చెప్పతూ తమ ఫారముల నయినా గిట్టుబాటు చేసుకోకపోయిన వ్యవసాయశాఖ వారి ప్రచారముక్రింద పరిశోధనల కిందనూ ఖర్చు అవుతుంది అన్నకూటము దుగా ఇదంతా పర్యవసానము క్షామాలు తయారు చేసుకొని పని ఆరంభము చేసేట్లయితే యీ నాడు డెల్టా ఏరియాలో తూగుసుపారుదలనన్నూ సులభము చేయవచ్చును ఏమంటే కృష్ణా పడమటి గోదావరి తూర్పుగోదావరి జిల్లాలలో చిన్న చిన్న నీటిజాళ్ళుగా పూర్వము అంటే ఆనకట్టలు కట్టక పూర్వము ఉన్నవాటి మరుగు నీటికాలువలుగా ఇంగ్లీషు ఇంజనీర్లు మార్చివేసినారు. ఇప్పుడు యీ మరుగునీటి పారుదలను ఏమిచేయవలెను అన్నా ఆయానీటిజాల్లను పయినుంచి అల్లాగద్దుకొనివస్తే శాశ్వతముగా ఈ కష్టు వదలి పోతుంది. ఆయానీటిజాల్లను పయినుంచి అల్లా గద్దుకొంటూ రావలెను అంటే ఏజిల్లాకు ఆ జిల్లాకు గద్దడము సాధ్యము అయ్యే పనికాదు. ఇది కాలక్రమేణా సాగించడానికి వీలు అయ్యేదిన్నీ కాదు. ఒక్కసారిగా ఒక్క ప్రాంతముకు యీ పని సాగించవలెను. మన రాష్ట్రము నైపర్తిక స్వరూపాన్ని బట్టి చూస్తే ముందుగా 14 వ అక్షాంశము లగాయతూ 20 వ అక్షాంశము వరకున్నూ ఏకదమ్మున ఈపని ఆరంభించవలెను. ఇందుకు ఆ చివరను జిల్లాలలోనూ ఈచివరను విశాఖపట్నములోనూ ప్రారంభిస్తాను అంటే ప్రయోజనము పూజ్యము.

అల్లిపురం జెయిలులో జబ్బులు

మదరాసు, డిశంబరు 16: బళ్లారి అల్లిపురం జెయిలునుండి విడుదలయిన కొన్నారెడ్డి సత్యనారాయణ - వరప్రసాదరావు, గోపేశ్వరరావుగార్లు ఆ జెయిల్లో రాజకీయఖైదీలు సుమారు 400 గలరనియు, పెక్కుమంది జబ్బుతో నున్నారనియు, పి. తరగతివారికి ముజిగ యివ్వలేదనియు, బి. తరగతివారికి కొబ్బరినూనె యిచ్చుట లేదనియు తెలిపిరి.

ఈ విషయమై అధికారవర్గములందు విచారింపగా, అల్లిపురం జెయిలులో రాజకీయ ఖైదీలు (23-11-44 తే) 517 గలరనియు, అందు 57 మంది జబ్బుతో చికిత్స పొందుచున్నారనియు, తెలియుచున్నది. ముజిగ లభించుట లేనందున దప్పయి స్థానంలో 28/11 తే ప్రభుత్వవారు ప్రకటించియున్నది. పడమటితీరం ఖైదీలకే కొబ్బరినూనె యిచ్చుచు యితరులకు నువ్వు నూనె యిస్తున్నారని తెలియుచున్నది.

శ్రీ పల్లంరాజుగారు

శ్రీ మల్లిప్రోలి పల్లంరాజుగారికి ఈనెల 20 వ తేదీ నుంచి ఎనిమిదినెల పెరోల్ మంజూరు చేసినారు.

రోడ్ల అభివృద్ధి

యుద్ధానంతర స్కీము వివరణ

మదరాసు, డిశంబరు 17: ఇంజనీరుల ఇన్స్టిట్యూటు దక్షిణ ఇండియాశాఖ వార్షిక సమావేశము రిపన్ భవనమునందు జె. హెచ్. తారపోరువారి అధ్యక్షతన సన్నాహ జరిగెను. వివిధ ప్రాంతములనుండి సుమారు 70 మంది ప్రతినిధులు వచ్చిరి ఉదయం సభ్యులు పెరియ మెట్టులో కార్పొరేషను ఎలక్ట్రిసిటీ, న్యూటను స్టూడియోలు చూచిరి.

హెచ్. ఆర్. డోగాగారు సభా ప్రారంభోపన్యాసము నొసంగుచు, మదరాసు రాష్ట్రంలో యుద్ధానంతర రోడ్ల అభివృద్ధి స్కీమునుగూర్చి తెలిపి. ఇపుడున్న రోడ్లను బాగుపరచుటయే గాక, 500 జనసంఖ్యగల ప్రతిగ్రామాన్ని రోడుతో కలుపుటకై గ్రామీణరోడ్లు 20,000 మైళ్ళు వేయవలసిన మరి. ఖర్చు రూ 66 కోట్లు పదేళ్లలో పని ముగియును. 2500 మైళ్ళు సిమెంటు కాంక్రీటు, 3000 మైళ్లు నల్లతారువి, మిగిలినవి మెకడంరోడ్లుగ నుండును. వంతెనలు కూడ కట్టబడును. బరువయిన బండ్లకు కాంక్రీటురోడు, వడిగపోవు మోటారులకు మార్గము వేరు చేయుటవలన రోడు ఎక్కువ కాలం మన్నును అని డోగ్రా గారు తెలిపిరి.

కారపోరువారు మ. ఇం. ఇంజనీరుల శాఖ భాగముగా పనిచేయుచున్నదనియు, దానికి స్వంత భవనముండాలనియు చెప్పిరి. 12 మంది సభ్యులు గల కార్యవర్గ మెన్నుకొనబడెను.

కార్పొరేషను రిజిస్ట్రేషన్ ఆఫీసరు

మదరాసు కార్పొరేషను రిజిస్ట్రేషన్ ఆఫీసరుగ టి. సౌందరరాజనుగారిని నియమించుటకు వారి కర్తవ్యత లేనందున వీలు లేదనియు, వేరొకరిని త్వరలో నియమించాలనియు, ప్రభుత్వంవారు కార్పొరేషనుకి సూచించిరి.

మొహరం ఉత్సవాల నిషేధం

మదరాసులో మొహరం పండుగ సందర్భమున ఎట్టి ఉత్సవాలు ఊరేగింపులు సభలు తమ అనుమతిలేనిది యీనెల 18 నుండి 27 వరకు జరుపరాదని పోలీసు కమిషనరుగారు ప్రకటించిరి.

రాఘవమీనను విడుదల

మదరాసు, డిశంబరు 16: ఎస్. ఆర్. రాఘవమీనను గారు (వేలూరు జెయిలు) మలబారు డిటెన్యూ విడుదల చేయబడిరి.

లయోలా కాలేజి స్టేషను

మదరాసు లయోలా కాలేజి విద్యార్థులు విన్నవించుకొన్నందున రైల్వే అధికారులు వారి కాలేజిదగ్గిరకోసం కాలేజిపట్నాల మధ్య నొక స్టేషను ఏర్పాటుచేయుటకు నిశ్చయించిరని తెలియుచున్నది

Eydol EYE DROPS
CURES CATARACT

స్టాకిస్టులు:—
స్పెన్సర్ అండ్ కో, లిమిటెడ్.
మౌంట్ రోడ్, మదరాసు.

The MOTORIST

and his Watch!

మోటారిస్టు అతని గడియారము

మామూలుగా నిత్యవాడుకకు పనికివచ్చే గడియారం డ్రైవింగు, సవారి, గల్ఫుఆట మొదలైన ప్రత్యేక సందర్భాలలోగూడ పనికి వస్తుంది. నిజానికి వెస్టు ఎండ్ గడియారాలన్నీ దృఢమైన నిర్మాణము అందమయిన ఫినిష్‌వల్ల చూపులకు బాగా వుండడమేకాకుండ 'నమ్మకంగా' అన్ని పరిస్థితుల్లోను నిర్దుష్టంగా పనిచేయును.

రవాణా యిబ్బందులవల్ల, ప్రకటించిన రకములన్నియు సప్లయిచెయ్యా సాధ్యపడక పోవచ్చును. మావద్ద సరకుండినంతవరకు ఆర్డరులను సరఫరాచేయుటకు సర్వశక్తుల వినియోగించెదము. సేవరు కంట్రోలువల్ల కేటలాగు పంపలేనందుకు చింతిల్లుచున్నాము.

వెస్టు ఎండ్ వాచ్ కంపెనీ, బొంబాయి & కలకత్తా.

WEST END WATCH CO.
BOMBAY — CALCUTTA



CERTIFIED
PAINTING CONTRACTOR

ఒక మహారాజు కోరిక...

JODHPUR,
Dated 16th September 1944.

JODHPUR STATE RAJPUTANA

Messrs. Jenson & Nicholson (India) Ltd.,
Bombay.

Dear Sirs,
Sub:- Painting & Distemper works at Chittar Palace -

This is to certify that Messrs. S.Manchersha & Co: have completed all Distempering work and major portion of the painting work of Chittar Palace with Jenson & Nicholson's materials to my entire satisfaction.

16/9/44

B.E.,C.E.,A.M.I.C.E. (India), M.R.S.I. (London).
PALACE ENGINEER, P. W. D.
Government of Jodhpur.

JENSON & NICHOLSON (INDIA) LTD.

మీ జిల్లాలోని సర్టిఫైడ్ జే. అండ్ ఎన్. పెయింటింగు కంట్రాక్టర్లు:-

ఎం. అరుణాచలం, ఇంజనీరు & కంట్రాక్టరు, 172, లామడ్సులోడ్డు, రాయపేట, మద్రాసు.
ఎన్.టి. పటేల్, బి యి., ఎ.ఎం.ఐ.ఇ. ఇంజనీర్ & కంట్రాక్టరు, 124, పూనమల్లిహైరోడు, కిల్పాకు, మద్రాసు.
కే. కమలకన్నన్, పి. డబ్లియు. డి. కంట్రాక్టరు, "విజేతా విలాస్" 14, శ్రీనివాసపురం, రెండవవీధి, రాయపేట, మద్రాసు.
కే. ఎన్. కుప్పన్న, బి. ఎ., కంట్రాక్టరు, శివస్వామిపురం ఎక్స్టెన్షన్, సేలం.
డి. వనమప్పకెట్టి, పి.డబ్లియు.డి. కంట్రాక్టరు, అనంతపురం.
రహీంతుల్లాసాహెబ్, పి. డబ్లియు. డి. కంట్రాక్టరు, కడప.
జి. హైదర్‌సాహెబ్, పి.డబ్లియు.డి.కంట్రాక్టరు, కర్నూలు.
జి. హనుమంతరావు, పి. డబ్లియు. డి. కంట్రాక్టరు, బళ్లారి.
జి. జోగయ్య, పి. డబ్లియు. డి. కంట్రాక్టరు, కాకినాడ.
ఆర్. ఎ. రాజగోపాల్, బి.ఎ. బి.ఇ. ఎ.ఎం.ఐ ఇ. (ఇండియా. ఇంజనీరు, శ్రీనరసింహరాజగోడ్డు, బెంగుళూరుసిటీ)

Edited, Printed & Published by S.SambhuPrasad at the Andhra Patrika Press, 7 Thambu Chetty St. Madras.